APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 17- 08- 2025 | సంపుటి : 15 | సంచిక : 363 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## రేపు, ఎల్లుండి..

- తెలంగాణకు భారీ వర్షసూచన
- వర్షలతో పొంగి పొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- సింగూరు గేట్లు ఎత్తడంతో మూసుకున్న వన దుర్గామాత ఆలయం

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్‌అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులువర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవపరమైతే తప్ప జనాలు బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం,మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్‌అలెర్ట్ జారీచేసింది.మరో 11 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని

మిగతా 2వ పేజీలో..



## కూలవరం అనగలరా?

- అక్కడో నీతి.. ఇక్కడో నీతా
- కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
- బిజెపి, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కెటిఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :** కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు.జాతీయ హోదా ఇచ్చి మరీ.. సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్,బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేక పోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరి పాలైనా, ఇటు తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ

మిగతా 2వ పేజీలో..

## అందుబాటులో ఉండండి

- భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి
- వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
- కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
- సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
- అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం



### వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

- వ్యక్తిగత కక్షల కోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకం ఆవిష్కరణలో సిఎం రేవంత్

2 లో..

**హైదరాబాద్- నీలగిరివార్త :** భారీవర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు.నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణశాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులువంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లాఅధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు,సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు,కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని..

మిగతా 2వ పేజీలో..



## కాళేశ్వరం.. మేడిగడ్డను కూల్చే కుట్రలు

- కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు
- సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
- బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్

**హైదరాబాద్ - నీలగిరివార్త :** కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ

మిగతా 2వ పేజీలో..

## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

- కెసిఆర్ వైభవం కల్పిస్తే.. రేవంత్ దెబ్బతీసారు
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్‌రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్ హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీఆర్ అని తెలిపారు. నిర్మాణ రంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేక పోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటుందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం



రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు, బెల్ట్, టీ-షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు

మిగతా 2వ పేజీలో..



## ఆడవారి కష్టాలు వేరులే!

- కంగనా రనౌత్ ద్విపాత్రాభినయం
- అటు రాజకీయం .. ఇటు సినిమా రంగం
- ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్

2 లో..



## ఖజానా దొంగలు దొరికారు!

- పట్టుకున్న ప్రత్యేక పోలీసు బృందాలు
- 20 రోజులు రెక్కీ తర్వాత చోరీ
- పలు ఆభరణాలు, నగదు అపహరణ
- చోరీ సొత్తు రికవరీ చేసిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన మాదాపూర్ డీసీపీ వినీత్

2 లో..



## నేడు భారత్‌కు శుభాన్షు శుక్లా

- రేపు ప్రధాని మోడీతో భేటీ

2 లో..

## ఎక్కడా వర్ష నష్టాలు జరక్కుండా చూడండి

- కల్వర్టుల, కాజ్‌వేల వద్ద అప్రమత్తం
- ఆర్ అండ్ బి అధికారులకు సూచన
- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఆర్అండ్‌బీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆదేశించారు. అధిక వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, వంతెనల వివరాలపై ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్షించారు. వరద



ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. 629 కిలో మీటర్లు రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మతులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు ఏర్పాడ్డాయని ఆరోపించారు.భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్‌వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు.71 చోట్ల క్లియర్ చేయగా మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్లు

మిగతా 2వ పేజీలో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

**హైదరాబాద్ - నీలగిరివార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని,అది పార్టీ చూసుకుంటుందన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలు పరిష్కరిస్తామన్నారు. బూత్‌లవారీగా సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తా మని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్

సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల



మిగతా 2వ పేజీలో..

నీలగిరి వార్త
ఆదివారం
17- 08- 2025

# యూరియా బాధలు పట్టని సర్కార్

**ఎక్స్ వేదికగా వీడియో షేర్ చేసిన హరీష్ రావు**



**హైదరాబాద్ - నీలగిరివార్త :** రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నా..ప్రభుత్వం మొద్దు నిద్ర వీడడం లేదని బిఆర్ఎస్ మండిపడింది. ఒక్క యూరియా బస్తా కోసం నిద్రాహారాలు మాని రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద పడిగాపులు గాస్తున్నారు. భారీ క్యూలైన్‌లో నిల్చున్నప్పటికీ చివరి రైతు వరకు దొరుకుతుందో.. దొరకదో తెలియని అయో మయ పరిస్థితి. రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి దాపురించింది. మహబూబాబాద్ జిల్లా గూడూరులో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థకు సంబంధించిన వీడియోను మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్ వేదికగా షేర్ చేశారు.

# నేడు భారత్‌కు శుభాన్షు శుక్లా

**రేపు ప్రధాని మోడీతో భేటీ**



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు.నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా, ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు తన పోస్టులో రాసుకొచ్చారు.

# నక్సలైట్లు దేశభక్తులెలా అవుతారు: బండి



**హైదరాబాద్- నీలగిరివార్త :** నక్సలైట్లే దేశ భక్తులని కొంత మంది అర్బన్ నక్సలైట్లు- చూపే ప్రయత్నం చేస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. నక్సలైట్లు ఏ దేశానికి భక్తులు?.. నక్సలిజాన్ని అంత మొందించడమే ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ లక్ష్యం.. నక్సలిజం ఇప్పటి వరకి సాధించి నది శూన్యం.. ఛత్తీస్‌గఢ్ లో పేదరిక నిర్మూలన జరిగిందా.. జాతీయ పతాకాన్ని ఎగుర వేసే పరిస్థితి లేదు.. నక్సలైట్లు- తుపాకీ గొట్టం ద్వారా సాధించినది ఏమిటి? అని ప్రశించారు. భద్రతా, అభివృద్ధి, ప్రజల భాగస్వామ్యంతో నరేంద్ర మోడీ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. అయితే, భారతదేశంలో నక్సలిజం నిర్మూలించడంలో కేంద్ర ప్రభుత్వం సక్సెస్ అయ్యింది అని కేంద్ర హోంమంత్రి బండి సంజయ్ చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి, కేసీఆర్ నక్సల్స్ తో చర్చలు జరుపాలని కోరారు.. అపరేషన్ కాగార్ ఆపాలని కోరారు.. రేవంత్ రెడ్డికి నక్సలిజంపై ద్వంద విధానం ఉంది.. రాష్ట్రంలో నక్సలైట్స్ పై నిషేధం విధించారు.. కేంద్రం మాత్రం చర్చలు జరపాలని అంటారు అని ఎద్దేవా చేశారు.

# ఖజానా దొంగలు దొరికారు!

**వివరాలు వెల్లడించిన డీసీపీ వినీత్**



**హైదరాబాద్- నీలగిరివార్త :** హైదరాబాద్ చందానగర్‌లోని ఖజానా జ్యువెలరీ దోపిడీ కేసును పోలీసులు ఛేదించారు. ప్రత్యేకబృందాలు నిఘా పెట్టి వారిని పట్టుకున్నారు. నిందితులను అదుపులోకి తీసుకొని వారి నుంచి నాటు తుపాకులు, బులెట్లు- స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను మాదాపూర్ డీసీపీ వినీత్ మీడియాకు వెల్లడించారు. నిందితులు ఖజానా జ్యువెలరీ వద్ద 20 రోజులు రెక్కీ నిర్వహించినట్లు- తెలిపారు. దోపిడీకి మొత్తం ఏడుగురు వ్యక్తులు వచ్చినట్లు- పేర్కొన్నారు. బైకులపై వచ్చి దోపిడీ చేసి, మళ్లీ బైకులపైనే పరారయ్యారు. నకిలీ నంబర్ ప్లేట్లతో వచ్చి చోరీకి పాల్పడి.. ఆ తర్వాత వాటిని మార్చుకున్నారు. నగర శివారులో, భద్రతాసిబ్బంది ఎక్కువగా లేని దుకాణాన్ని ఎంచుకొని దోపిడీకి పాల్పడ్డారు. 10 కిలోల వెండి ఆభరణాలు, వస్తువులతో పరారయ్యారు. ఈ ముఠా గతంలో కోల్‌కతా, బిహార్, కర్ణాటకలో దోపిడీలకు పాల్పడినట్లు- గుర్తించాం. రెండేళ్లుగా హైదరాబాద్‌లో ఉంటూ చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు. ఈ బిహార్ ముఠా హైదరాబాద్‌లో చేసిన తొలి చోరీ ఇది. ఇతర రాష్ట్రాల కూలీలను నియమించుకునే వాళ్లు జాగ్రత్తగా ఉండాలి. కూలీలకు ఏమైనా నేర చరిత్ర ఉందా అని ఆరా తీయాలి. లేబర్ సప్లయ్ ఏజెన్సీలు తమ వద్దకు వస్తున్న వారి వివరాలు మాకు ఇస్తే బాగుంటుందని వినీత్ తెలిపారు.

# క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం: పిసిసి



**హైదరాబాద్- నీలగిరివార్త :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుం దని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

# వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సింఎం రేవంత్



**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా గూడ అంజన్న,దాశరథి, కాళోజీ, అందెశ్రీ,గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మోకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

# ఆడవారి కష్టాలు వేరులే!

- కంగనా రనౌత్ ద్విపాత్రాభినయం
- అటు రాజకీయం.. ఇటు సినిమా రంగం
- ఆడవారి నెలసరి బాధలపై హాట్ కామెంట్స్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** నటి, ఎంపి కంగనా రనౌత్ ఏ విషయంలో అయినా ముక్కుసూటిగా ఉంటారు. ఎంపిగా ఆమె హిమాచల్ మండి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నెలసరి సమయంలో ఉండే బాధ, ఇబ్బందులు సామాన్య మహిళలకే కాదు.. సెలబ్రిటీలకు తప్పవన్నారు నటి, ఎంపీ కంగనా రనౌత్. వారు కూడా ఈ సమస్యలకు అతీతం కాదన్నారు. సినీరంగం నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేసిన కంగనా తాజాగా ఈ రెండు రంగాలను పోలుస్తూ మహిళగా తాను ఎదుర్కొంటున్న సమస్యను పంచుకున్నారు. ఈ రెండు రంగాలు పూర్తిగా భిన్నమైనవి. ఇండస్ట్రీలో హీరోయిన్స్‌కు కారవాన్‌లు ఉంటాయి. అవుట్‌డోర్ చిత్రీకరణల సమయంలో ప్రత్యేకమైన సదుపాయాలు కూడా చిత్రబృందం ఏర్పాటు చేస్తుంది. దాంతో పీరియడ్స్ సమయంలో మరింత శ్రద్ధ తీసుకునే వీలుంటుంది. వాష్‌రూమ్‌లకు వెళ్లే సదుపాయం ఉంటుంది. విశ్రాంతి కూడా తీసుకోవచ్చు. అవసరం అనుకుంటే టీమ్‌తో చెప్పి మినరల్ వాటర్‌ను కూడా వేడి చేసి ఉపయోగించుకోవచ్చు. కానీ, ఇప్పుడు నేను ఉంటోన్న రంగం పూర్తిగా వేరు. ఒక్కోసారి పర్యటనలో భాగంగా రోజుకు 12 గంటలు ప్రయాణించాల్సి వస్తుంది. కనీసం టాయిలెట్‌కు వెళ్లడానికి కూడా ఉండదు. నాకే కాదు.. ఇతర ఎంపీలకు కూడా ఇదే సమస్య ఉంది. అందరూ అనుకునేంత చిన్న ఇబ్బంది కాదిది. పెద్ద విపత్తుతో పోల్చొచ్చు. దీన్ని వర్ణించడం కూడా అసాధ్యం అని తెలిపారు. తన నటనతో నాలుగు జాతీయ అవార్డులను సొంతం చేసుకున్న ఈ నటి.. 2024లో భాజపా తరఫున హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీలో ఎంపీగా పోటీ చేసి విజయం సాధించారు. అమ్మాయిలు వయసులో ఉండి ఏదైనా సాధించాలనే పట్టుదలతో ఉన్నప్పుడు ఒక పెళ్లి అయ్యి పిల్లలు ఉన్న వ్యక్తి మీతో సంబంధం పెట్టుకోవాలని ప్రయత్నిస్తే అది మగవాడి తప్పు కాదు. మీరు పెళ్ళి అయిన వాళ్ళతో సంబంధం పెట్టుకోవడం మీ తప్పు అని జనాలు ఎప్పుడూ మహిళను తప్పుగా చూస్తారు. ఇలాంటి సందర్భాల్లో అమ్మాయి తప్పు చేసినట్లే, మగవాడి తప్పు చేశాడు అని ఎవరు అనుకోరంటూ కంగనా అభిప్రాయపడింది. అలాగే డేటింగ్ యాప్స్ వాడకం గురించి కంగనా మాట్లాడుతూ.. ఇవి సమాజంలో మురికి కాలువ లాంటివని.. ఆత్మవిశ్వాసం లేని వారు, ఎవరో ఒకరి గుర్తింపు కోసం చూసేవాళ్లు మాత్రమే ఇలాంటివి వాడుతా రని కంగానా చెప్పుకోచ్చింది. పెద్దలు కుదిర్చిన వివాహం ద్వారా అయిన లేదా చదువుకున్న టైంలో అయిన అమ్మాయిలు తమ పార్ట్‌నర్‌లను వెతుక్కోవాలని కంగనా సూచించింది. అలాగే లివ్-ఇన్ రిలేషన్‌లు అమ్మాయిలకు సురక్షితం కాదని కంగనా చెప్పుకోచ్చింది. ఇలాంటి రిలేషన్‌లో అమ్మాయిలకు గర్భం వస్తే కుటుంబం నుంచి సరైన తోడు ఉండదని చెప్పుకోచ్చింది. ఇకపోతే నెలసరి బాధలపై ఇటీవల నటి జాన్వీ కపూర్ కూడా స్పందించిది. అబ్బాయిలకు ఈసమస్య ఉంటే తెలిసేదని వ్యాఖ్యానించింది.

# కూలవరం అనగలరా?

మొదటిపేజీ తరువాయి..

అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

# రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

మొదటిపేజీ తరువాయి..

ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు.ఎంతసేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్ని బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ చొరవతో హైదరాబాద్ పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందన్నారు. హైదరాబాద్ ఇమేజ్ రేవంత్ పాలనలో డ్యామేజీ అయ్యిందని అసహనం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీలో భవన నిర్మాణ అనుమతులు తగ్గిపోయాయని పేర్కొన్నారు. హెచ్ఎండీఏలో కార్యకలాపాలు పడకేశాయని తెలిపారు. రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీని అడ్డం పెట్టుకుని రేవంత్ బిల్డర్లను బెదిరిస్తున్నారని దాసోజు ధ్వజమెత్తారు.

# అందుబాటులో ఉండండి

మొదటిపేజీ తరువాయి..

పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్యశాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశు నష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహిం చాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి

మొదటిపేజీ తరువాయి..

పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు.తామంతా అందుబాటులో ఉండి ప్రజాసమ స్యలు పరిష్కరిస్తామని మంత్రులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత అజారుద్దీన్ సహా స్థానిక నేతలు పాల్గొన్నారు.

# రేపు, ఎల్లుండి..

మొదటిపేజీ తరువాయి..

తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లేవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు. ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టెత్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు.

# కాళేశ్వరం.. మేడిగడ్డను కూల్చే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

రిపేర్లు చేయ కుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త

తెలుగు దినపత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 17.08.2025




## విద్యార్థులకు క్రికెట్ కిట్లను అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 15:**

79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గట్టుపల్ మండలం తేరటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రికెట్ కిట్లను పంపించారు. ఈ మేరకు తన అనుచరులైన బిఆర్ఎస్ నాయకులు కట్ట స్వామి శుక్రవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆట వస్తువులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే నుండి ఇప్పటివరకు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసిల పోరం మండల అధ్యక్షులు గోరిగ సత్తయ్య, బరిగల లింగయ్య ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ శివ కుమార్ పాల్గొన్నారు.




## రవీంద్రబాబు కుటుంబానికి అండగా ఉంటాం.

### మాజీ ఎమ్మెల్యే పాల్గుణ

**డుంబ్రిగుడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని తూటంగి పంచాయితీ గేదలబంద గ్రావ ఎనికి చెందిన శెట్టి రవీంద్రబాబు గురువారం గుండెపోటుకు గురై విశా ఖపట్నం కేజీహెచ్లో చికిత్స పొందుతు శుక్రవారం మృతి చెందిన విషయం తెలుసుకున్న అరకులోయ మాజీ ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ శనివారం నిర్వహించే దాహనసంస్కరణ కార్యక్రమనికి హజరయ్యా రూ ఆయనతో పాటు మన్యప్రగతి చారిటిబుల్ ట్రస్ట్ చైర్మన్ చెట్టి వికా ష్ రవీంద్రబాబు మృతదేహం వద్ద నివాళిలు అర్పించి కన్నిరు పర్యాం అయ్యారు. రవీంద్రబాబుకు మాజీ ఎమ్మెల్యే పాల్గుణతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తు వారి కుటుంబానికి ఓదార్చారు. 2017లో వైకాపా సమన్వయ కర్తగా నియమించినప్పటి నుంచి రవీంద్రబాబు తనతో ఉన్నరని అన్నారు. ఎంతో మృదుస్వభావి, వైకాపా పార్టీ పట్ల అంకితభావంతో పని చేశారని, రవీంద్రబాబు లేని లోటు పుడ్చలేనిదని అన్నారు. రవీంద్రబాబు మరణం తనను ఎంతగానో కలిచివేసిందని దుఃఖిస్తు తూ కుటుంబీకులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ ప్రగాఢ సానుభూతిని వ యక్తం చేశారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు శెట్టి గంగా ధర్స్వామి, డుంబ్రిగుడ, పెదబయలు జడ్పీటీసీలు జానకమ్మ, కూడా బొంజిబాబు, ఎంపీపీలు బాకా ఈశ్వరి, వైస్ఎంపీపీ శెట్టి ఆన ంద్రావు, మాజీ ఎంపీపీ సల్లంగి ఉమమహేశ్వరరావు, ఉమ్మడి జిల్లాల ఎస్టీసెల్ మాజీ అధ్యక్షుడు కమ్మిడి ఆశోక్, నియోజకవర్గ కల్చరల్ వింగ్ అధ్యక్షురాలు బంగురు శాంతి, సీనియర్ నాయకుడు, ముఖి సాంబ, నాయకులు నరసింహమూర్తి, చాటరి కృష్ణరావు, బాకా సింహాచలం, గుంటసీమ సర్పంచ్ బొమ్మ నాగేశ్వరరావు పాల్గొన్నారు.




## చినుకు పడితే బురదమయం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు కొవ్వూరు వానాకాలం వచ్చిందంటే కొవ్వూరు పట్టణ రెండో వార్డ్ శ్రీరామ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి శ్రీరామ కాలనీలో రోడ్డుపై వర్షం నీరు నిల్వ ఉండి రోడ్లన్నీ బురదమయం అయ్యాయి డ్రైనేజీ పూడికలు సర్రిగా తీయకపోవడం వాళ్ళ డ్రైనేజీ నీళ్లు రోడ్డు మీదకు రావడంతో రోడ్లు బురద మాయమయి దోమలు ఈగలు వంటివి పెరిగిపోయి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారని వెంటనే మున్సిపల్ అధికార స్పందించి డ్రైనేజీ వ్యవస్థను బాగు చేసి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు వాపోయారు.



## ఘనంగా నగేష్ షెట్కార్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 16 :**

ఉమ్మడి మెదక్ మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షెట్కర్ పుట్టినరోజు సందర్భంగా నారాయణఖేడ్ లోని సాయిబాబా ఫంక్షన్ హాలులో %వీ% సురేష్ షెట్కార్,నగేష్ షెట్కార్ గార్లకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు వారికి కల్లుగీత కార్మికుల జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్,నాయిబ్రాహ్మణ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ %ఎ% నరేందర్,%=వీ ణతీ%. శంకర్,భూమాగౌడ్,దుమ్మ రాజు గార్లు కలిశారు.



## ఓటు చోరీ కి వ్యతిరేకంగా శంకర్ పల్లీ లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇన్చార్జి భీమ్ భరత్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

ఈ రోజు చేవెళ్ళ నియోజక వర్గంలో నీ శంకర్ పల్లి పట్టణంలో చౌరస్తా వద్ద ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు రంగా రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్ల నరసింహ రెడ్డి అధ్యక్షతన ఓట్ చోర్.. ఘడి చోర్.. భారీ కొవ్వొత్తుల ర్యాలీ లో ముఖ్య అతిథిలుగా రంగా రెడ్డి జిల్లా ఇన్చార్జ్ లి శివ సేన రెడ్డి , చేవెళ్ళ పార్లమెంట్ ఇన్చార్జ్ రామ్మోహన్ గా , చైర్మన్ జ్ఞానేశ్వర్ , పార్లమెంట్ జనరల్ సెక్రటరీ కిషన్ , పి సి సి వైస్ చైర్మన్ వేణు , రంగా రెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జ్యోతి భీమ్ భరత్ , తీగల అనిత హరినాథ్ రెడ్డి , పారిజాతం నరసింహ రెడ్డి లి , ముఖ్య నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామేన భీమ్ భరత్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ఓటు చోరీపై చేస్తున్న పోరాటంలో ఒకరి ఓటు దొంగలించడం అంటే ఒకరి హక్కులను దొంగలించడమే అన్నారు.మోడీ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి చేసిన ద్రోహం అని, ప్రజాస్వామ్యాన్ని రక్షించు కోవడం ప్రతి పౌరుడి కర్తవ్యం అని అన్నారు....

ఈ కార్యక్రమంలో వీరితో పాటుగా పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , శంకర్పల్లి మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి , మొయినాబాద్ మండలం అధ్యక్షులు మానయ్య , నవాబ్ పెట్ మండల అధ్యక్షులు వెంకటయ్య , షా బాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, నర్సింలు , చేవెళ్ళ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి , ప్రస్తుత యూత్ కాంగ్రెస్ అన్ని మండలాల అధ్యక్షులు , చేవెళ్ళ నియోజక వర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రమ్య , మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ , సీనియర్ నాయకులు కార్యకర్తలు. డివిజన్ పార్టీ అధ్యక్షులు, ఎం. బ్లాక్, బి. బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మార్కెట్ కమిటీ




డైరెక్టర్ లు ,ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపీటీసీ లు సీనియర్ నాయకులు తదితరులు సకాలంలో పాల్గొని విజయవంతం చేశారు

నవాబుపేట్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నవపేట్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి. నవపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్. యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు. కిసాన్ సేల్ అధ్యక్షులు గుండాల శ్రీనివాసరెడ్డి .ఎకమామిడి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముక్కు పరమేష్. యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేష్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవ ఉత్తమ అవార్డులు అందుకున్న అధికారులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందజేసిన ఉత్తమ అవార్డులు అందుకున్న వారిలో చోడవరం అధికారులు వీరే. మండల తహసిల్దార్ ఏ. రామారావు, మేజర్ పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీనివాసరావు, పోలీస్ స్టేషన్ సిఐ పి. అప్పలరాజు, వ్యవసాయ విస్తరణ అధికారి బి. త్రివిక్రమ కిరణ్ లు హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, ఉద్యోగులకు ప్రత్యేకంగా అందించే అవార్డుల్లో చోడవరం నుండి పలు శాఖల అధికారులు ఉత్తమ అవార్డులు పొందడం పట్ల ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు హర్షం వ్యక్తం చేశారు. అవార్డులు అందుకున్న అధికారులను ఎంపీడీవో ఆంజనేయులు రెవెన్యూ, వ్యవసాయ శాఖ పోలీస్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు.



## స్వయంభు శివాలయం - మన చోడవరం ఆవిష్కరణ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



రాష్ట్రంలోని స్వయం భూ దేవాలయాలు అన్నింటిలో పురాణ ప్రసిద్ధి చెందిన "స్వయం భూ శివాలయం - మన చోడవరం" అను గ్రంధాన్ని స్థానిక ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు శివా లయం ఆవరణలో ఆవిష్కరించారు. విశాఖకు చెందిన శ్రీ నిర్మలా నృత్య నికేతన్, బొల్లాప్రగడ విజయ జ్యోతి రచించిన స్వయం భూ శివాలయం - మన చోడవరం అను గ్రంధం స్వయం భు గంగా సమేత గౌరీ పరమేశ్వరుల విశిష్టతను మరింత చాటి చెప్పేందుకు ఉపకరిస్తుందని ఎమ్మెల్యే రాజు అన్నారు. ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ఈ గ్రంథాన్ని రచించిన రచయితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ గూనూరు సురేష్, ఈ.ఓ. ఎస్.వి.వి. సత్యనారాయణ, రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గోవాడ సుగర్స్ మాజీ చైర్మన్ గూనూరు మల్లు నాయుడు, మాజీ ఎం.పీ.పీ గూనూరు వెంకట సత్యనారాయణ (పెదబాబు), ప్రధాన అర్చకులు కొడమంచిలి చలపతిరావు, కొడమంచిలి వెంకటరావు, కొడమంచిలి షణ్ముఖ శాస్త్రి (శ్రీనివాస్), సంగీస మహేష్, విగ్నేష్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద శనివారం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఈ ఏ ఆగస్టు16. ప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన రోజు సందర్భంగా రాష్ట్రంలోని 26 జిల్లాలలో తాలూకా యూనిట్లలో మండలాలలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తరపున సంఘం గుర్తింపు కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సందర్భంలో కొవ్వూరులో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది

ఈ సందర్భంగా రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగుల పక్షాన అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఇంకా అభివృద్ధి చెందాలని ఇంకా అనేక సమస్యలపై నిరంతరము నిత్యం పోరాటం చేయాలని అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు సంఘం ఒక వారధి లాగా పని చేస్తూ ఉద్యోగులకు న్యాయమైన డిమాండ్ల పై పనిచేస్తుంది కనుక రాష్ట్రంలో ఉన్నటువంటి ఉద్యోగులు అందరూ కూడా ఈ సంఘానికి మద్దతు తెలియజేసి సంఘ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ నక్క వెంకటరత్నం అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి మోహన్ సుంకవల్లి హరికృష్ణ మర్రి సుబ్రమణ్యం పోలిశెట్టి శివ పాల్గొన్నారు.



## గణేష్ నవరాత్రులు శాంతియుతంగా నిర్వహించడానికి సహకరించండి సిఐ రాజారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

గణేష్ నవరాత్రుల సందర్భంగా పండుగ సాఫీగా, శాంతియుతంగా జరగడానికి ఎల్లారెడ్డి సిఐ, ఎస్సై ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పండుగ ప్రారంభానికి ముందు, పండుగ జరుగుతున్న సమయంలో, అలాగే గణేష్ విగ్రహాల నిమజ్జన సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను విపులంగా చర్చించారు.

అన్ని నిర్వాహకులు పోలీస్ విభాగానికి సహకరించాలని, పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎల్లారెడ్డి పోలీసులు కోరారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్ధతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్‌ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్క య్యిందని బిఆర్‌ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్‌ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్‌ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్‌ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్‌ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నాని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

# సరోగసి పేరుతో శిశు విక్రయాలు

## పేద మహిళలకు డబ్బులు ఆశ చూపి పిల్లల సేకరణ

## డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో పోలీసులు వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్16నీలగిరి వార్త

దేశ వ్యాప్తంగా కలకలం సృష్టించిన సృష్టి ఫెర్టిలిటీ- సెంటర్ కేసుకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. డాక్టర్ నమ్రత నేరం అంగీకరించినట్లు కన్ఫెషన్ రిపోర్ట్‌లో పోలీసులు పేర్కొన్నారు. సికింద్రాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో పోలీసుల దర్యాప్తు కొనసాగుతోంది. ఈ కేసులో నిందితురాలు డాక్టర్ నమ్రత నేరాంగీకార పత్రంలో కీలక అంశాలు నమోదు చేశారు. నమ్రత నేరాన్ని అంగీకరించినట్లు- పోలీసులు పేర్కొన్నారు. నేరాంగీకార పత్రంలోని వివరాల ప్రకారం.. విజయవాడ, సికింద్రాబాద్, విశాఖలో ఫెర్టిలిటీ- సెంటర్లు నడిపారు. సరోగసి పేరుతో నమ్రత రూ.20 లక్షల నుంచి రూ.30 లక్షలు వసూలు చేశారు. ఏజెంట్లను నియమించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బులు ఆశచూపి శిశువు విక్రయానికి ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఆ పిల్లలను సరోగసి ద్వారా పుట్టిన వారిగా నమ్మించారు. పై విషయాలతో పాటు.. పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు- నమ్రత ఒప్పుకొన్నారు.

ఆ కన్ఫెషన్ రిపోర్టు ప్రకారం డాక్టర్ నమ్రత ఏం చెప్పిందంటే.. '1998లో మొదటిసారి విజయవాడలో ఫెర్టిలిటీ- సెంటర్‌ను స్థాపించారు. 2007లో సికింద్రాబాద్లో రెండో బ్రాంచ్‌ను ప్రారంభించాను. ఆ తర్వాత వైజాగ్‌లోనూ మరో ఫెర్టిలిటీ సెంటర్‌ను ప్రారంభించాను. తన రెండవ కుమారుడు జయంతికృష్ణ న్యాయవాదిగా ఉంటూ సహకరించేవాడు. సరోగసి పేరుతో ఒక్కో జంట దగ్గర 20 నుండి 30 లక్షల వరకు వసూలు చేశారు. ఏజెంట్ల ద్వారా పిల్లలను కొనుగోలు చేసేవారు. అబార్షన్ కోసం ఆస్పత్రికి వచ్చే గర్భిణీలను గుర్తించి వారికి డబ్బులు ఆశ చూపారు. ప్రసవం తర్వాత వారి పిల్లల్ని కొనుగోలు చేశారు. ఎంతోమంది పిల్లలు లేని దంపతులకు సరోగసి ద్వారా పుట్టిన పిల్లలుగా నమ్మించారు. మొదట మహారాణిపేట పోలీస్ స్టేషన్లో నమ్రత మీద కేసు నమోదు అయింది. ఆ తరువాత వైజాగ్ టూ టౌన్ , గోపాలపురం పోలీస్ స్టేషన్లలో ఐదు కేసులు.. గుంటూరు కొత్తపేటలో మరో కేసు నమోదైంది. 2020లో మహారాణిపేటలో నమోదైన కేసులో రిమాండ్‌కు వెళ్లి వచ్చారు. పిల్లల్ని కొనుగోలు చేయడంలో సంజయ్‌తో పాటు సంతోషి కీలకంగా వ్యవహరించారు. సికింద్రాబాద్ సెంటర్లో సూపర్వైజర్ కం ఫార్మసిస్ట్‌గా కృష్ణ.. రిసెప్షనిస్ట్‌గా పద్మ.. -టెలికాలర్‌గా అర్చన, మేరీ, సోనా..నర్సుగా సురేఖ.. ల్యాబ్ టెక్నీషియన్‌గా ప్రభాకర్ ఉన్నారు. వైజాగ్ సెంటర్లో మేనేజర్‌గా కళ్యాణి, ల్యాబ్ టెక్నీషియన్‌గా రమ్య ఉన్నారు. విజయవాడలో డాక్టర్ మధులత, డాక్టర్ కిషోర్ బాబు, డాక్టర్ కరుణ కీలకంగా వ్యవహరించారు. అనస్తీషియా డాక్టర్‌గా గాంధీ హాస్పిటల్‌కి చెందిన సదానందం కీలకంగా ఉన్నారు. డబ్బు మొత్తాన్ని వివిధ బ్యాంకులకు బదిలీ చేసేవారు. సరోగసి కేస్ షీట్లు- మొత్తాన్ని ఎవరు ముట్టుకోకుండా భద్రంగా దాచేవారు. కన్సల్టెన్సీ రూమ్‌లో ప్రత్యేక బాక్సులో వీటిని భద్రపరిచారు. గోపాలపురంలో ఫిర్యాదు చేసిన రాజస్థాన్ దంపతుల కేస్‌లో సరోగసి ద్వారా బిడ్డను ఇస్తానని హామీఇ÷-చారు. అక్కడే తేడా కొట్టడంతో డొంకంతా కదిలింది.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

## సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్ సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

వాషింగ్టన్,ఆగస్ట్16నీలగిరి వార్త

ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళ్తుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ-సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్




ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

## వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది

## కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి

## సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి

## అధికారులకు సిఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు16నీలగిరి వార్త

భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్‌ఎఫ్, ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు-ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన



ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశు నష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్‌ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్‌ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# సెలవులతో శ్రీశైలంలో భక్తుల రద్దీ - భారీగా తరలి వచ్చిన భక్తులు

నంద్యాల,ఆగస్ట్16నీలగిరి వార్త

శ్రీశైలం మల్లన్న దర్శనం కోసం భక్తులు తరలివస్తున్నారు. వారాంతపురు వరుస సెలవులు రావటంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు. పవిత్రమైన శ్రావణమాసం... జనాలు గుళ్ల బాట పట్టారు.

శ్రావణమాసం చివరి వారం కావడంతో శ్రీశైలం మల్లన్న ఆలయానికి పో-టె-త్తారు. మల్లన్న క్షేత్రంలో భక్తులు రద్దీ భారీగా పెరిగింది. కృష్ణాష్టమి విశేషమైన రోజు కావడంతో భక్తులు తెల్లవారుజామున పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించారు. భక్తుల రద్దీ కారణంగా ఈనెల 18 వరకు శ్రీస్వామివారి గర్భాలయ,అభిషేకాలు సామూహిక అభిషేకాలు.. నిలిపివేశారు. శ్రీమల్లికార్జునస్వామివారి స్పర్శ దర్శనం కూడా రద్దు చేసి భక్తులందరికి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. ఇప్పటికే క్యూ కాంప్లెక్స్‌లు భక్తులతో నిండిపోయాయి. సర్వదర్శనానికి గంటల తరబడి వేచి చూస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు రోజులు కావడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి, స్వామి అమ్మవార్ల దర్శనార్థం క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీస్వామి అమ్మవారి దర్శనానికి సుమారు గంట నుండి 2 గంటల సమయం పడుతుంది. భక్తుల రద్దీ పెరగడంతో ఆలయ క్యూలైన్లలో భక్తులు ఇబ్బందులు కలుగకుండా అల్పాహారం... మంచినీరు ...బిస్కెట్స్... పాలు అందిస్తున్నామని ఆలయ ఈవో తెలిపారు

# నవాబుపేట మండల పర్యటనకు విచ్చేసిన మంత్రులకు, ఎమ్మెల్యేకు నిరసన సెగ

**నవాబ్ పేట్ మండల లో మంత్రులను అడ్డుకోవాలనుకున్న బిజెపి నాయకుల ముందస్తు అరెస్టులు**

**కొంతమంది నాయకులు సమస్యలపై వినతిపత్రం అందిస్తాం అన్న నీరాకరించిన పోలీస్ వ్యవస్థ**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

ప్రజా సమస్యలపై స్పందించాల్సిన ప్రభుత్వ ప్రతినిధులు, ప్రజల గొంతును వినకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఏం మొఖం పెట్టుకొని పర్యటన చేస్తున్నారని బిజెపి శ్రేణులు ప్రశ్నించాయి నవాబుపేట మండలంలో మంత్రుల పర్యటన ఉందని తెలుసుకున్న బిజెపి శ్రేణులు నవాబ్ పేట్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి దుస్థితిని చూడాలని మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన ఎమ్మెల్యే రోడ్ల దుస్థితిపై స్పందించకపోవడం ఏంటని ఆందోళన వ్యక్తం చేశారు .అదే రోడ్లలో రోజు తిరుగుతూ ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకొని ప్రజాప్రతినిధులను ప్రశ్నిస్తూ మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రానికి మరియు వివిధ గ్రామాలకు వెళ్లే రోడ్ల అద్వాన స్థితిపై నిరసన వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని రోడ్డును వెంటనే ఫోర్ లైన్ రోడ్డుగా చేసి డివైడర్ నిర్మించి ఎల్ఈడీ లైట్లు తో ఏర్పాటు చేయాలని.ఇందిరమ్మ ఇళ్లు తమ పార్టీకి చెందిన వారికే కేటాయించిన విషయాన్ని నిలదీస్తూ .పంచాయతీలకు ఎలాంటి నిధులు కేటాయించని పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సంబంధించిన మంత్రి ఏ ముఖం పెట్టుకొని గ్రామపంచాయతీలను సందర్శించాలనుకుం టున్నారని ప్రశ్నిస్తూ ,యంత్రాంగం సహకరిస్తే ఐదు మందితో సమస్యలపై వినతి పత్రం అందించాలనుకున్న బిజెపి నాయకులు అధికారులు నిరాకరించడంతో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి, బీజేవైఎం అధ్యక్షుడు శ్రీహరి, శివచంద్ మహేందర్ లను ముందస్తు అరెస్టు చేయగా మరి కొంతమంది జిల్లా నాయకులు శ్రీకాంత్ రెడ్డి జగన్ రమేష్ గాలయ్య, మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి కార్యదర్శి మహేందర్, సీనియర్ నాయకులు నరసింహ చారి మల్లేశం, శేఖర్ తదితరులు మంత్రి సీతక్కని అడ్డుకున్నారు తదనంతరం నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది



ఇలా ప్రజా సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి చేరనివ్వకుండా, సమస్యలపై స్పందించని నాయకులను వ్యతిరేకిస్తూ బిజెపి నాయకులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు విజయవంతం చేయండి

**- రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణంచడం హర్షం వ్యక్తం చేసిన**

**- వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్**

నీలగిరి వార్త ఆగస్టు 16 వనపర్తి జిల్లా

పెబ్బేర్ మండల కేంద్రంలో తెలంగాణ బహుజన మొదటి మహారాజు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతిని ఆగస్టు 18 వ తేదీ సోమవారం రోజు ఉదయం 8 గంటలకు సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఈ కార్యక్రమనీ నిర్వహించడం జరుగుతున్నది.ఇట్టి కార్యక్రమాన్ని పెబ్బేరు మండలం అధ్యక్షులు మాచర్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక గౌడ పంక్షన్ హాలో ఏర్పాటు చేసిన విలేకురుల సమావేశంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్యులు పున్నం ప్రభాకర్ గౌడ్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరపాలని నిర్ణంచడం హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహణ కోసం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గం నర్సయి పల్లి గ్రామానికి చెందిన శ్రీమతి రేవతి గౌడ్ ను సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ఉత్సవాలు కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా ప్రభుత్వం నియమిచడం హర్షించదగిన విషయము.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మాచర్ల శ్రీనివాస్ గౌడ్,వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్,గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు ఎస్ రామన్ గౌడ్,మాజీ ఎంపిటిసి శివశంకర్ గౌడ్,మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్,గౌడ సంఘం ఉపాధ్యక్షుడు ఉమేష్ గౌడ్,రమేష్ గౌడ్,శ్యామ్ సుందర్ గౌడ్,సలహాదార్, రాజా గౌడ్ జి భాస్కర్ గౌడ్,ఎన్ వెంకటేష్ గౌడ్ తదితరులలు పాల్గొన్నారు.



# ఘనంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి వేడుకలు

**ఘన నివాళులు అర్పించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.!**

హయత్ నగర్ నీలగిరి వార్త (ఆగస్టు 16):

హయత్ నగర్ డివిజన్ భారతీయ జనత పార్టీ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజపేయి 7వ వర్ధంతి సందర్భంగా శనివారం ఏర్పాటు చేసినా కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిధులుగా పాల్గొని వాజపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆర్ ఎస్ ఎస్ ప్రచారక్ గా ఆయన జీవితం ప్రారంభించి, రాజకీయాలలో అత్యున్నత పదవి చేపట్టి, పాకిస్తాన్ లాంటి శత్రు దేశాలనూ గడగడాలాడించి, ఒక ఓటు ను అక్రమంగా కొనలేక తన ప్రభుత్వాన్ని తృణ ప్రాయంగా వదులుకున్న మహా నేత...మూడు సార్లు ప్రదాని పదవి చేపట్టి సొంతంగా ఇల్లు కూడా నిర్మించుకోని నిస్వార్ధ నాయకుడని, వారు చూపిన బాటలో నడుస్తూ రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ మరింత బలోపితం చేసే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా నాయకులు జాంజా నాయక్, పారంద మహేష్, డివిజన్ కార్యవర్గ సభ్యులు గోవింద చారి, జనార్ధన్,నర్సింహా, సురేష్ రెడ్డి, సూర్య నాయక్, బాలు,అరుణ్ బీజేవైఎం నాయకులు ప్రేమ్, అఖిల్, భరత్,ప్రణవ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు..



# చించల్ పెట్ గ్రామంలో పలు భవనాల శంకుస్థాపనలో పాల్గొన్న

**పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క**

**చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



నవాబ్ పేట్ మండలం ఎమ్మెల్యే స్వగ్రామం చించల్ పేట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాలను పంచాయతీ రాజ్ శాఖ సీతక్కలి రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ , మైనారిటీ సంక్షేమశాఖ "అడ్లూరి లక్ష్మణ్ కుమార్" , రాష్ట్ర చీఫ్ విప్ "పట్నం మహేందర్ రెడ్డి" చేవెళ్ల శాసనసభ్యులు లి"కాలే యాదయ్య" .ముందుగా మంత్రులకు గ్రామస్తులు బతుకమ్మ, బోనాలు, గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు.గ్రామంలో నూతనంగా నిర్మించిన భవనాలు 15 లక్షలతో అంగన్ వాడీ భవనం, 20 లక్షలతో బీసీ కమ్యూనిటీ భవనం, 20 లక్షల నిధులతో పశు వైద్యశాల ఉప కేంద్రం, 20లక్షల డ్వాక్రా భవనం, 20 లక్షల నిధులతో ఎస్సీ కమ్యూనిటీ భవనం, ప్రాథమిక వైద్య ఉప కేంద్రం, నిధులతో గ్రామపంచాయతీ భవనాలను నిర్మించిన వాటిని ప్రారంభించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పెబ్బేర్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు

నీలగిరి వార్త ఆగస్టు 16 వనపర్తి జిల్లా



పెబ్బేరు పట్టణానికి చెందిన ప్యారసాని సత్యనారాయణ అనే వ్యక్తి తమిళనాడులోని అరుణాచలం (తిరువన్నామలై) వెళ్తున్నానని చెప్పి ఇప్పటివరకు ఇంటికి తిరిగిరాలేదు.ఈ విషయమై వారి కుటుంబ సభ్యులు పెబ్బేరు పోలిస్ స్టేషన్ లో ఈ నెల 12న ఫిర్యాదు చేశారు పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పెబ్బేరు పట్టణానికి చెందిన పి.సత్యనారాయణ ఈనెల 3వ తేదీన తిరువన్నామలై వెళ్తున్నట్లు ఇంట్లో చెప్పి గద్వాల్లో ట్రైన్ ఎక్కి వెళ్లాడు. 5వ తేదీ వరకు ఇంట్లో వాళ్లతో ఫోన్ టచ్ లో ఉన్నాడు ఆ తరవాత అందుబాటులోకి రాలేదు.అతడు రెగ్యులర్గా తీర్థయాత్రలకు వెళ్తూ వస్తూ ఉంటాడు.ఈ క్రమంలోనే తిరిగివస్తాడు కదా అని కుటుంబ సభ్యులు అనుకున్నారు.కాని అతను రాకపోవడంతో ఈ నెల 12న అతడి తల్లి సుశీలమ్మ పెబ్బేరు పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నా ఆచూకీ లభించడంలేదు.ఎవరికైనా ఇతడు కనిపిస్తే ఫోన్ 96718862305, 9381944500,8712670624 నంబర్ లను ఫోన్ చేయవలసిందిగా వారు కోరారు.

# కాళేశ్వర..మేడిగడ్డను కూల్చే కుట్రలు

**కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు**

**సిబిఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి**

**బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్**

హైదరాబాద్,ఆగస్టు16నీలగిరి వార్త

కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తిపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి, కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గారు**

నీలగిరి వార్త చౌడాపూర్ మండల ప్రతినిధి ఆగస్టు 17

ఈరోజు పరిగి పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాలని అదే విధంగా ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వికలాంగుల హక్కులను సాధించుకుందామని సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాల్సిందిగా వికలాంగుల సన్నాహక సమావేశంలో ఇవాళ పరిగి నియోజకవర్గ స్థాయిలో పిలుపునిచ్చారు అట్టి కార్యక్రమంలో వివిధ వికలాంగుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, చేయూత పింఛన్ దారులు, ఒంటరి మహిళా దారులు, వితంతువులు, వృద్ధప్య పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు

ఈరోజు పరిగి పట్టణ కేంద్రంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి సన్నాహక సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాలని అదే విధంగా ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి వికలాంగుల హక్కులను సాధించుకుందామని సెప్టెంబర్ 3వ తేదీన జరిగే మహాగర్జనను విజయవంతం చేయాల్సిందిగా వికలాంగుల సన్నాహక సమావేశంలో ఇవాళ పరిగి నియోజకవర్గ స్థాయిలో పిలుపునిచ్చారు అట్టి కార్యక్రమంలో వివిధ వికలాంగుల సంఘాల నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు, చేయూత పింఛన్ దారులు, ఒంటరి మహిళా దారులు, వితంతువులు, వృద్ధప్య పింఛన్ దారులు తదితరులు పాల్గొన్నారు




# ఘనంగా నాగేష్ శెట్కార్ జన్మదిన వేడుకలో పాల్గొన్న

**ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్,నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు, కార్పొరేషన్ చైర్మన్ బాలరాజ్**

నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 16 :

జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ జన్మదిన ఈ నెల 08/08/25 నాడు కలదు .పార్లమెంట్ సమావేశలు ఉండడం వలన ఎంపీ అందుబాటులో లేక పోవడం తో సోదరుడు ఈరోజు ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ జన్మదిన సందర్భంగా సాయిబాబా ఫంక్షన్ హాల్ లొ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు

ముందుగా కృష్ణా అష్టమి సందర్భంగా కృష్ణా మందిరం కృష్ణా వేడుకల్లో పాల్గొని దర్శించుకున్నారు సాయిబాబా ఫంక్షన్ హల్ జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్, ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ నారాయణాఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్,పీసీసీ సభ్యులు శంకరయ్య స్వామి,డీసీసీ ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,యువనేత సాగర్ శెట్కార్‌లి మరియు పార్లమెంట్ పరిధిలోని కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కాట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమం మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ అధ్యక్షులు తాహిర్ అలీ, మూడ రాజు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, నియోజికవర్గం ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, బీసీ సెల్ అధ్యక్షులు మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు ముత్తుపదార్థాలపై యువతకు అవగాహన

**దేవరకొండ నీలగిరి వార్త**

యువత మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల అలవాటుకు దూరంగా ఉండాలని లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. నాంపల్లి మండలం లోని పసునూరు గ్రామంలో యువ వికాస్ కార్యక్రమంలో భాగంగా శనివారం యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు యువతను పక్కదారి పట్టించే డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సులు లక్ష మంది విద్యార్థులకు చేరవేసే విధంగా కార్యక్రమాలు రూపకల్పన జరుగుతుందని తెలిపారు. మత్తుపదార్థాల వినియోగం ద్వారా యువత జీవితాలు బుగ్గిపాలవుతాయని పేర్కొన్నారు. అనంతరం మోటివేటర్ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహాన్ మోటివేషన్ స్పీచ్ ను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీనివాసులు ,లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ , బుడిగవెంకటయ్య ముదిరాజ్ నల్లగాసు సత్యనారాయణ , దినేష్ , కడారి బలరాం యాదవ్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం నక్క యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికసంఘం 5వ మండల మహాసభలను జయప్రదం చేయండి

### - సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16**

మునగాల: భవన నిర్మాణ కార్మిక సంఘం మునగాల మండల 5వ. మహాసభలు ఈనెల 18న సోమవారం నాడు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లాకమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు,

శనివారం సుందరయ్య భవనంలో షేక్ దస్తగిరి అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం గత మండల మహాసభ నుంచి నేడు జరగబోతున్న మండల మహాసభ వరకు గత కార్యక్రమాల సమీక్ష పై చర్చించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ నెల 18న సోమవారం నాడు జరుగు 5వ మండల మహాసభలో రూపొందించుకొని కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కొరకు నిరంతరం పని చేస్తామని తెలియజేస్తూ కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ దస్తగిరి, మండలకార్యదర్శి నాగేంద్రబాబు మండల సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు, సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు ఉపాధ్యక్షులు షేక్ సైదా షేక్ జాన్ పాషా, షేక్ కాజా, జి కనకయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమ పథకాల ప్రచారంలో దూసుకు పోతున్న ఈశ్వరమ్మ

### ఏక్కడకు వెళ్లిన పుష్కలంగా ప్రజాదరణ

### నియోజకవర్గంలో పార్టీ కి పూర్వ వైభవం

**పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి**

కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చి ఏడాది పూర్తి చేసుకొన్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంయుక్త సహకారంతో సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లో చేరవేస్తూ అమలు చేయడం , ఒక భాగం అయితే.. వాటిని పర్యవేక్షణ చేయడం అధికార్ల వంతు కాగా క్షేత్ర స్థాయిలో ఇంటింటికి ప్రచార రూపంలో తీసుకొని వెళ్ళడం అనేదే పెద్ద శవాలతో కూడుకొన్న పెద్ద సమస్య...? అటువంటి పెద్ద శవాలను సైతం లెక్క చేయకుండా ఎన్నో ఒడిదుడుకుల మధ్య సమస్యలను అధిగమిస్తూ పాడేరు నియోజకవర్గంలో లేడీ సింగమలై గిడ్డి ఈశ్వరి తనదైన శైలిలో దూసుకు పోతు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రచారం చేస్తూ ప్రజల్లో చేరవేస్తూ పార్టీ కేడర్ ను మరింత ఉత్తేజ పరుస్తూ పూర్వ వైభవం తీసుకొని వస్తున్న దిశగా అడుగులు మడుగులై వేస్తున్నారు. ఈశ్వరమ్మ నియోజక వర్గంలో ఏక్కడ వెళ్ళిన నీరాజనాలు పలుకుతున్నారు.ప్రజా ధారణ రోజు రోజుకు పెరుగుతూనే వస్తుంది. పాడేరు నియోజకవర్గంలో వైసీపీ పార్టీకి చెందిన ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు గెలిచి ఉన్నపటికీ కనీసం మండల కేంద్రాలకు కూడా వెళ్ళిన పరిస్థితి లేదు దాంతో ఈశ్వరమ్మ కు కలిసి వచినట్లే..? కాగా పాడేరు నియోజకవర్గంలో 2 గ్రూపులు గా విడిపోయిన పరిస్థితి ఉన్నపటికీ కూడా ఈనెల 9 న ఆదివాసీ దినోత్సవం వేడుకలు జరుపుకొనే కార్యక్రమనీ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాడేరు వచ్చిన సందర్భంలో కార్యక్రమం విజయవంతం చేయడంలో ఈశ్వరమ్మ కీలక పాత్ర పోషిస్తువచ్చారు. ఇక్కడ కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి ఈశ్వరమ్మా ప్రశంసలు అందుకున్నారు.దీంతో మరింత ఉత్తేజంతో దూసుకు పోతున్నారు. స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి తన ప్రసంగంలో పాడేరు గ్రూపు రాజకీయాలను దృష్టిలో పెట్టుకుని గత సార్వత్రిక ఎన్నికల్లో మనవాళ్లే వైసీపీకి పనిచేసిన సంఘటనలు తన దృష్టికి వచ్చాయని పాడేరు నియోజకవర్గంలో ఎవరు ఏం చేస్తున్నారన్నది స్పష్టంగా ఒక నివేదికే నా దగ్గర ఉందని ఘాటుగా విమర్శించడం వెనక ఆ గ్రూపు రాజకీయ లావారికి ఘాటుగా తగిలినట్టే అవ్వడం ఈశ్వరమ్మకు సానుకూల సాంకేతాలు వచ్చింది అనడంలో ఎటువంటి సందేహమే లేదు.మిగతా 2 గ్రూపుల నాయకుల భవిష్యత్ పై నీలి మేఘాలు కమ్ముకొన్నట్లే కనిపిస్తునట్లు కనిపిస్తుంది. ఇదే ప్రజా ధారణ తో పార్టీ పూర్వ వైభవం తీసుకొని వస్తె రాబోయే ఎన్నికల్లో ఈశ్వరమ్మ నియోజక వర్గంలో తిరుగు లేని నాయకురాలిగా చెరగని ముద్ర వేసుకోవడం కాయం.



## ఎమ్మెల్యే దృష్టికి రైతు నీటి సమస్య

### అక్కడికక్కడే పరిష్కరించిన ఎమ్మెల్యే

### హర్షం వ్యక్తం చేసిన కట్ట కొమ్ముతాండ రైతులు

**దేవరకొండ నీలగిరి వార్త**

రైతు సమస్యలను పరిష్కరించడమే తన ముఖ్య ఉద్దేశమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముదిగొండ ఆశ్రమ పాఠశాల హాస్టల్ కి జండా కార్యక్రమం సందర్భంగా కార్యక్రమం చేసుకొని వస్తుండంగా కట్ట కొమ్ము తండా వద్ద నేనావత్ శివయ్య మాజీ సర్పంచ్ తండావాసులు ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తో అక్కడ ఉన్న పరిస్థితి చెప్పి ఆ పరిష్కారం చేయగలరని ఆ కెనాల్ కాలువ జామ్ అవడం వల్ల సుమారు 40 ఎకరాలు వాటర్ నిల్వ ఉండడంవల్ల నష్టపోతున్నారు .రైతులు అందుకోసం ఎమ్మెల్యే తో కలిసి మాట్లాడడం జరిగింది వెంటనే స్పందించి ఇరిగేషన్ డి డి ఈ తో మాట్లాడి అధికారులలు స్పందించి వాటికి సంబందించిన ఎస్టిమేంట్ మరియు ఆ కెనాల్ వాటర్ పోయే విధంగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు సంతోషించారు.



## దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించిన శాసనసభ్యులు లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ/నీలగిరి వార్త/ ఆగస్ట్ 16**

అడవిదేవులపల్లి మండలంలో నిర్మిస్తున్న దున్నపోతుల గండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సందర్శించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రాజెక్టు పరిసరాలు పరిశీలించారు.అకాల వర్షాల కారణంగా ప్రాజెక్ట్ నీటిలో మునిగిపోవడంతో త్వరితగతిన నీటిని తొలగించి పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



## మడేలయ్య దేవాలయ ఉత్సవాలు ప్రారంభం

### - సీతాలమ్మ, మడేలయ్యా, పోతురాజుల విగ్రహాల ఊరేగింపు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:ఆగస్టు16**

మునగాల:మునగాలగ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక చెరువుగట్టు శివాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రజకుల కుల దైవం శ్రీ సీతాలమ్మ సమేత మడేలయ్య స్వామి నూతన దేవాలయ ప్రారంభోత్సవ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభం అయ్యాయి, నూతన దేవాలయం నందు ఆగస్టు 18న సోమవారం ప్రతిష్టించనున్న సీతాలమ్మ, మడేలయ్యా ,పోతురాజుల విగ్రహాలను శనివారం స్థానిక శివాలయం నందు ప్రత్యేక ట్రాక్టర్ పైకి ఎక్కించి మునగాల గ్రామంలోని పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు, ఈసందర్భంగా గ్రామంలోని రజక ఆడపడుచులు తమ ఇంటి ముందుకు వచ్చిన స్వామి వారి విగ్రహాలకు నీళ్లు ఆరబోసి ,పసుపు కుంకుమల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు , దేవాలయ కమిటీకార్యవర్గ సభ్యులు, మరియు రజక సంఘం సభ్యులు పాల్గొన్నారు.



## ఇందిరాఅనాధవృద్ధాశ్రమంలో కుక్కడపు అనన్య జన్మదిన వేడుకలు సందర్భంగా అన్న వితరణకార్యక్రమం

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16**

మునగాల: మండలపరిధిలోని ముకుందాపురం గ్రామంలో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో కోదాడ పట్టణానికి చెందిన ప్రముఖులు కుక్కడపు గౌరీ, మనమరాలు జన్మదినం సందర్భంగా ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు, మానసిక వికలాంగులకు, వారి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈసందర్భంగా వారు మాట్లాడుతూ,ఇలాంటి పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, వివిధ కార్యక్రమాల సందర్భంగా అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేయడం అభినందనీయమని, ఇలాంటి కార్యక్రమాలను ప్రతి ఒక్కరూ స్పందించి ఇలాంటి ఆశ్రమాలకు అన్నదాన కార్యక్రమాలతో పాటు, ఎవరికి తోచిన సహాయాన్ని వారు విధిగా అందించి ఆశ్రమానికి సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు, ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ స్వర్ణ రథం ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**దేవరకొండ నీలగిరి వార్త**




శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం నెలకొల్పనున్న స్వర్ణ రథం ఈనెల 17 18 తేదీలలో స్వర్ణ రథము అద్భుత శిల్ప కళ నైపుణ్యముతో తెలంగాణ రాష్ట్రంలోనే ప్ర ప్రధముగా వాసవి మాతకు బంగారు పూతతో చేయబడిన స్వర్ణ రథంలో అమ్మవారిని దేవాలయ మాడవీధులలో ఊరేగించుటకు సర్వం సిద్ధమైంది 18 సోమవారం అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలోనుండి సాయంత్రం 4 గంటలకు రథోత్సవం అఖండ ప్రజానీకం మధ్య స్వర్ణ రథయాత్ర మొదలవుతుందని స్వర్ణ రథ నిర్మాణ కమిటీ పేర్కొంది.

## Rk సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ మండలం శేరిపల్లి గ్రామం పెద్దతండా ప్రాథమిక పాఠశాల యందు ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినం పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ ఈ యొక్క మహత్తర కార్యక్రమం చేపట్టడం చాలా సంతోషంగా ఉందనీ నేటి కాలంలో తెలిసి తెలియని వయ్యస్సులో పిల్లలకు వస్తున్న వ్యాధులకు ఒక కారణం ప్లాస్టిక్ వాడడం అని అలాంటి వాటికి దూరంగా ఉంచడం మన బాధ్యత, అదేవిదంగా పకృతి కాలుష్య నివారణకు మన వంతుగా అందరు సహాయం చేయాలనీ సూచించి, పాఠశాల ప్రాథనొపధ్యాయులు ఎల్లయ్య గారికి సన్మానం చేసి జ్ఞాపికను బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ముసిని అంజన్,ఉప అధ్యక్షులు ఎండీ అన్వార్,కరాటే మాస్టర్ శ్రీను, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్,జానకి రామ్, రామావత్ రాజా, ఎండీ మాకబుల్, కొండ ప్రేమాకుమార్, టీ ప్రతాప్,గుండాల వెంకట్, మాస్టర్ జగన్, జక్కుల లింగం, గ్రామ మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## చింతబ్బాయి గ్రామంలో బోనాలు

### ఈనెల సోమవారం అంగరంగ వైభవంగా జరగనున్న బోనాలు

**దేవరకొండ నీలగిరి వార్త**



చింతబ్బాయి గ్రామంలో గ్రామదేవతలైన బొడ్రాయి ముత్యాలమ్మ పెద్దమ్మ తల్లి లకు బోనాలు తీయడం జరుగుతుందని గ్రామ మాజీ సర్పంచ్ నోముల మల్లేష్ యాదవ్ తెలిపారు. సోమవారం గ్రామంలో గ్రామ యాదవ సోదరులతో అంగరంగ వైభవంగా బోనాలు తీయడంతో పాటు గ్రామ దేవతలకు పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదవ సోదరులు అత్యధిక సంఖ్యలో హాజరై గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి బోనాలు నిర్వహించాలని తీర్మానించినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్తయ్య యాదవ్ ,బచ్చయ్య యాదవ్, మల్లయ్య యాదవ్, వెంకటయ్య యాదవ్ ,సీనయ్య యాదవ్ ,యాదయ్య యాదవ్, తదితరులు పేర్కొన్నారు.

## మంత్రి ఉత్తమ్ సహకారంతోనే అభివృద్ధి సాధ్యం

**నీలగిరి వార్త గరిడేపల్లి.**

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో,గరిడేపల్లి మండలం,కల్మలచేరువు గ్రామానికి రూ.2,84,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మంజూరు చేయడం జరిగింది.ఈ చెక్కులను కల్మలచెరువు గ్రామ మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసాల యోహాన్, మాజీ జెడ్ పిటీసి బచ్చలకూరి మట్టయ్య,మాజీ వైస్ ఎంపీపీ మూలగుండ్ల సైదిరెడ్డి సియం ఆర్ ఎఫ్. చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరిగింది. సీఎం సహాయ నిధి ద్వారా లబ్ధిపొందిన వారు జానపాటి వినోద్ తండ్రి సోమయ్య రూ.60,000 వేలు. .కట్టబోయిన మంగమ్మ భర్త నారాయణ రూ.60,000 వేలు.వట్టే వెంకన్న తండ్రి పుల్లయ్య రూ.46,500 వేలు.ఆనంతు ధనమ్మ భర్త వెంకన్న రూ.40,000 వేలు 5.సల్ల చంద్రమ్మ భర్త సైదులు 34,000 వేలు అమరవరపు చిన్న మట్టయ్య తండ్రి గోపయ్య రూ.27,500 వేలు. మహేశ్వరపు దుర్గయ్య తండ్రి సైదులు 16,500 వేలు ఈ కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరె కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి, పి ఏ సి ఎస్ మాజీ డైరెక్టర్ మూలగుండ్ల సుధాకర్ రెడ్డి,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణప్రసాద్,మాజీ వార్డ్ నెంబర్లు అమరవరపు ప్రేమ్,నట్టే నర్సింహారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొల్లగాని సైదులు,ఇ%శీ%జం యాదగిరి రెడ్డి,వట్టే మల్లయ్య,అమరవరపు నవీన్,బాలేన నర్సింహరావు,పాశం నర్సిరెడ్డి,ఆవుల మాధవరెడ్డి,నామని శంకర్,కందుకూరి కృష్ణారెడ్డి,అమరవరపు శ్రీను, అధిమల్ల గోపి,కల్మలచేరువు గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినటర్ అమరవరపు గిరి,గుగులోతు చంద్రశేఖర్,తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులకు క్రికెట్ కిట్లను అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

**గట్టుప్పల్ ,నీలగిరి వార్తా ప్రతినిధి, ఆగస్టు 16:**

మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గట్టుపల్ మండలం తేరటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రికెట్ కిట్లను పంపించారు. ఈ మేరకు తన అనుచరులైన బిఆర్ఎస్ నాయకులు కట్ట స్వామి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఆట వస్తువులను పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కూసుకుంట్ల చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరిగ సత్తయ్య, బరిగల లింగయ్య పాల్గొన్నారు.



## "మునగాల మండలకేంద్రంలో మండల ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు" న్యూప్రజ్ఞ హై స్కూల్ విద్యాసంస్థల కరస్పాండెంట్" కాంచానీ కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఆగస్టు 16**

మునగాల:మండలకేంద్రంలోని స్థానిక న్యూ ప్రెస్ క్లబ్ మునగాల 2025, ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు కాంచాని కృష్ణమూర్తి, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ గౌరవ అధ్యక్షులు అలుగుబెల్లి వెంకటరెడ్డి, ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు సంగిశెట్టి ఉపేందర్ మాట్లాడుతూ, కాంచాని కృష్ణమూర్తి, మునగాల మండల కేంద్రంలో న్యూ ప్రజ్ఞ హైస్కూల్ విద్యాసంస్థలను స్థాపించి కొన్నివేల మంది విద్యార్థులను తీర్చిదిద్దారని, జర్నలిజంలో సమస్యలపై వార్త కథనాలను రాసి, మండల నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు, ఈ కార్యక్రమంలో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి లింగంపల్లి నాగబాబు, మండల ఉపాధ్యక్షులు అనంతుల కృష్ణ, కోశాధికారి సుంకరి సతీష్, సహాయకార్యదర్శి బంగారపు శ్రీను, సందీప్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## అక్షర శ్రీ లో అంగరంగ వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

చీడికాడ అక్షర శ్రీ విద్యానికేతన్ పాఠశాలలో ప్రిన్సిపాల్ మధు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు బాలకృష్ణ వేషధారణలో అద్భుతంగా అలరించగా, గోపికల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణంలో మధురమైన కృష్ణగానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగాప్రిన్సిపాల్ మధు మాట్లాడుతూహిందూ సంప్రదాయాలు, సాంప్రదాయ పండుగలు పిల్లలకు పరిచయం చేయడం, వాటి విలువలను బోధించడం పాఠశాల యొక్క ప్రధాన లక్ష్యం. ఇలాంటి ఉత్సవాలు విద్యార్థుల్లో భక్తి, క్రమశిక్షణ, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందిస్తాయి" అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ వేడుకను విజయవంతం చేశారు.



## మూలపేటలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**

అనకాపల్లి మండలం మూలపేటలో శ్రీ కృష్ణ మారుతి యువజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయం లో స్వామి వారికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ 9 రోజులు స్వామి వారు రోజు కో అవతారం తో భక్తులు కు దర్శనం యిస్తారు అని, అలాగే ఆలయం లో ఉదయం, రాత్రి పూజలు నిర్వహించితామని తెలిపారు. కార్యక్రమం లో ఆలయం కమిటీ సభ్యులు ఐతా రమణ, నరేష్, ఉప్పిలి శివ సాయి, కోన లక్ష్మణ, ఉప్పిలి ఆదినారాయణ, హరీష్, జయంత్, పల్ల వాసు, భాను, రాజేష్, సురేంద్ర, తులసి, ప్రసాద్, సాయి, వెంకటేష్, గణేష్ పాల్గొన్నారు



# సూర్యాపేటలో ఇండ్లు ఇచ్చినా నీళ్ళిచ్చిన అది కాంగ్రెస్ ఘనతే

**పదేళ్ళు మంత్రిగా ఉన్న జగదీష్ రెడ్డి ప్రజలకేం చేసిండో చెప్పాలి**

**బీఆర్ఎస్ ప్రభుత్వంలో పది కుటుంబాలే లక్షల కోట్లు దోచుకూన్నారు.**

**తమ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందిస్తాం**

**ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీలో సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట నియోజకవర్గంలో పేదలకు ఇండ్లొచ్చినా రైతులకు నీళ్ళొచ్చినా అది కాంగ్రెస్ ప్రబుత్వంలోనే వచ్చాయి తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వంలో కాదని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శనివారం పెన్‌పహాడ్ మండలంలోని అన్నారం గ్రామంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్తో అప్పగించిన తెలంగాణాను దివాళా తీయించి పందికొక్కుల్లా కేసీఆర్, జగదీష్ రెడ్డి వంటి ఓ పది కుటుంబాలే లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. మన ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఎమ్మెల్యే కాక ముందు అయనకున్నది ఎంత ఇప్పుడున్నది ఎంత అని ప్రజలందరికి తెలుసన్నారు. ఏ నాడు సమయానికి రాని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని మద్యలో వదిలేసి వెళ్ళడం సరి కాదన్నారు. పదేళ్ళలో మంత్రిగా పని చేసిన ఆయన ఈ మండలంలో ఎంతమందికి పథకాలు ఇచ్చారో సమాదానం చెప్పాలన్నారు. చీదెళ్ళ గ్రామంలో ఇండ్లకు అతి గతి లేదని తిరిగి అలాంటి ఆయన ప్రస్తుతం మనకు ఎమ్మెల్యే కావడం మన దౌర్భగ్యమన్నారు. సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీమంత్రివర్యులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి త్యాగాలతోనే సూర్యాపేట నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అండతో నేను, సర్వోత్తమ్ రెడ్డి పోతు భాస్కర్ ప్రజలందరికి అందుబాటులో ఉంటామన్నారు. ఇండ్లు రాని వారు మరల దరకాస్తు చేసుకోవాలని అందరికి ఇండ్లు ఇచ్చే బాధ్యత రాంరెడ్డి దామోదర్ రేడ్డి తీసుకున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కాలంలో 3400ల ఇండ్లను ప్రతి నియోజకవర్గానికి ఇస్తుందని ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. రేషన్ కార్డులు లేని వారికి కూడా కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత దేశంలో రేవంత్ రెడ్డికే దక్కుతుందని సంపన్నులే కాదు పేదలు సన్నబియ్యం తినాలనే సంకల్పంతో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డితో కలసి హుజూర్‌నగర్ లో మొదటిసారిగా సన్నబియ్యం పంపిణీ, తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం జరిగిందన్నారు. పథకాలు రాని వారు నిరాశ చెందాల్సిన పని లేదన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పొందిన వారు వెంటనే ఇండ్లు మొదలు పెట్టాలని అధికారులు అన్ని వివరిస్తారని దశల వారీగా ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన బిల్లులు వస్తాయన్నారు. తమ ప్రభుత్వం నిరుపేదలందరి సొంతింటి కలను నెరవేరుస్తుందని మీ గృహ ప్రవేశ కార్యక్రమాలకు మన నాయకుడు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కూడా వస్తారని అన్నారు.



# కోదాడ కేంద్రంగా CMRF చెక్కుల స్కామ్ లో ఆరుగురు అరెస్టు

**నీలగిరి వార్త కోదాడ**

**నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా.....**

కోదాడలో సీ. ఎం ఆర్. ఎఫ్. చెక్కులు స్కాం లో ఆరుగురు అరెస్ట్. మొత్తం 44 చెక్కులకు గానూ.. 38 చెక్కులను విత్ డ్రా చేసిన గ్యాంగ్.. ఇంకో ఆరు చెక్కులను విత్ డ్రా చేసేందుకు ప్లాన్ చేస్తుండగా పట్టుకున్న పోలీసులు. 9 లక్షల 30 వేల నగదు.. ఆరు మొబైల్స్ సీజ్.. రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడ్డ 6 గురు నిందితుల అరెస్ట్....- రూ.9.30 లక్షలు స్వాధీనం - 8 చెక్కులు స్వాధీనం.

**అరెస్ట్ చేయబడిన కేసు వివరములు**

Cr. No. 251/2025 U/s 61 (2),318(4), 319(2), 338,340 (2) BNS of P.S Kodad Town, Suryapet Dist.

**నిందితుల వివరములు**

1) చెడపంగు నరేష్, వయసు: 30 సం,,లు, కులం యస్ సి మాదిగ, వృత్తి: ప్రయివేటు ఉద్యోగం, అంజని సిమెంట్ కంపెనీ, నివాసం: దొండపాడు గ్రామం, చింతలపాలెం,2) మర్ల వీరబాబు,, 34 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, R/o వేపల మాదారం గ్రామం మేళ్లచెరువు మండలం,3) ఉప్పుల మధు, వయస్సు: 35 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, R/o సర్వారం గ్రామం మోతే మండలం,
4) సురగాని రాంబాబు, వ,, 34 సం,,లు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, R/o నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం, 5) గుంటుక సందీప్, వ,,34 సం,,లు, కులం: ముదిరాజ్, వృత్తి: శాసన మండలి లో ఔట్ సోర్స్ లో కంప్యూటర్ ఆపరేటర్ R/o బతుకమ్మ కుంట, అంబర్ పేట N/o రంగశాయిపేట, వరంగల్, 6) రంగిశెట్టి వెంకట రావు, వ,, 30 సం,,లు, కులం: మున్నూరు కాపు, వృత్తి: ప్రైవేట్ జాబ్, R/o రామాపురం గ్రామం మేళ్లచెరువు మండలం.సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐ.పి.ఎస్.

**స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు**

1) రూ. 9,30,000/- నగదు , 2). 5 సెల్ ఫోన్లు , 3). 6 వాడని చెక్కులు. (44 చెక్కుల మొత్తం విలువ : రూ. 15,83,500/- అందులో విత్ డ్రా కానీ 8 చెక్కుల విలువ రూ. 2,20,500/- విత్ డ్రా చేసిన 36 చెక్కుల విలువ రూ. 13,63,000/- మొత్తం ఫేక్ లబ్దిదారులకు కమిషన్ రూపంలో ఇచ్చినవి %=ం% 1,18,000/- నేరస్థుల నుండి రికవరి చేసిన నగదు రూ. 9,30,000/- %ూా%-1 వద్ద నుండి రూ.1,40,000/- , %ూా%-2 వద్ద నుండి రూ.90,000/- %ూా%-3 వద్ద నుండి రూ.2,50,000/- %ూా%-4 వద్ద నుండి రూ.2,50,000/- %ూా%-5 వద్ద నుండి రూ.2,00,000/- ).

**నేర విధానము.**

కోదాడ నియోజకవర్గం మాజీ MLA బొల్లం మల్లయ్య యాదవ్ క్యాంప్ ఆఫీసు నందు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్, మరియు EX MLA బొల్లం మల్లయ్య యాదవ్ వద్ద ప్రైవేట్ PA లు గా పని చేసిన మర్ల వీరబాబు, ఉప్పల మధులు వద్దనే ముఖ్య మంత్రి సహాయ నిధి సంబందించిన CMRF చెక్కులను కలిగి మర్ల వీరబాబు, ఉప్పల మధు లు పర్యవేక్షించేవారు. 2023 సం,, నవంబర్ నెలలో జనరల్ ఎలెక్షన్ కోడ్ వస్తున్నది చూసి MLA క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేశ్, వీరబాబు, మధు, మరియు వారి వెంట తిరిగే సూరగని రాంబాబు దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న 44 %జవీ=ఖీ% చెక్ లను ప్రక్కన పెట్టి అట్టి చేక్కులను వారు రీవాలిడేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్నవేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నినారు, అట్టి పథకం లో బాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలి లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అక్కౌంట్స్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను లబ్ది దారులకు చెందకుండా నకిలీ అక్కౌంట్స్ ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులు అందరు కలిసి పంచుకున్నారు. చెడపంగు నరేష్ తన స్నేహితుడు అయిన రంగిశెట్టి వెంకట రావు అక్కౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడు, గుంటుక సందీప్ నుండి డ్రా చెయ్యని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన సెల్ ఫోన్లు 5, నకిలీ అక్కౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన రూ. 9,30,000/- నగదు స్వాదీన%శీ% చేసుకోవడం జరిగినది, మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు రూ. 13,63,000/-రూపాయల విలువ ఉండును, అరెస్ట్ చేసిన ముద్దయులను రిమాండ్ కు తరలించబడును. మాజీ %మీూా% అధ్వర్యంలో లబ్దిదారులు ధరకాస్తు చేసుకున్నారు, క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి మాజీ %మీూా% కి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారు,
ఇట్టి CMRF చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన DSP శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ K. శివ శంకర్, SI హనుమ నాయక్, CCS ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ,, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, , శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యల్లా రెడ్డి, సతీశ్ నాయుడు, రాంబాబు లను సూర్యాపేట జిల్లా S P, K. నరసింహ IPS ఈ సందర్భంగా అభినందించడం జరిగినది, ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి SP రివార్డ్స్ అందించారు...



# ఉత్తమ బ్యాంకుగా కో-ఆపరేటివ్ అర్చన బ్యాంక్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ది.కొవ్వూరు కోపరేటివ్ అర్చన బ్యాంక్ ఉత్తమ ప్రతిభ కనపరచినందుకు.79 వ స్వతంత్ర దినోత్సవం రోజు రాజమండ్రిలో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పర్యాటక శాఖామంత్రి కందుల దుర్గేష్ చేతుల మీదుగా ఉత్తమ విశిష్ట సేవా పురస్కారాన్ని అందుకున్న బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ. పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా శనివారం సభ్యులు కార్యవర్గ సభ్యులు అభినంద సభ ఏర్పాటు చేశారు. సభ్యులు కార్యవర్గ సభ్యులు ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ మాట్లాడుతూ కార్పొరేట్ బ్యాంకులతో పోటీపడుతూ ప్రజలకు ఉత్తమ బ్యాంకింగ్ సేవలను అందించడంలో, బ్యాంకు అభివృద్ధి పదంలో నడిపించడంలో సభ్యులు కార్యవర్గం సభ్యులు డిపాజిట్లుల ను కృషి వాళ్లనే ఈ అవార్డు వచ్చిందని వారిని అభినందించారు 2002 సంవత్సరం లో నష్టాల బాటలో ఉన్న కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు మా పాలకవర్గం కార్యవర్గ బాధ్యతలను చేపట్టిన సంవత్సర కాలంలో లాభాల బాటలో పెట్టాం అని ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ, అతి తక్కువ వడ్డీతో రైతులకు వ్యవసాయ రుణాలను , బంగారు ఆభరణాలపై రుణాలను, గృహ విద్యా, వైద్యం పాడి రైతులకు లోన్స్ ఇచ్చామన్నారు . బ్యాంకు 32 కోట్లు డిపాజిట్లు ఉన్నాయని లోన్స్ సుమారు 25 కోట్లు ఇస్తున్నామని సభ్యులు లోన్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయడం సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు కమర్షియల్ బ్యాంకు ధీటుగా లోన్స్ ఇవ్వడం జరుగుతుందని వారం రోజుల్లోనే లోన్స్ ఇవ్వబడుతున్నాయని ఆయన తెలియజేశారు. లాభాల బాటలో నడిపించడంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమవిశిష్ట సేవా పురస్కారాలను అందుకోవడం ఆనందదాయకమని, అన్నారు, ఈ కార్యక్రమంలోకోపరేట్ వర్కింగ్ బ్యాంక్ సొసైటీ కార్యదర్శి వి ఎస్ శ్రీనివాస్, డైరెక్టర్లు పాలింపాటి చినబాబు చౌదరి, దాయన రామకృష్ణ, కుప్పాల ప్రసాదు రావు పాల్గొన్నారు.



# వాడపల్లి ఆలయాన్ని సందర్శించిన జవహర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని శనివారం కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, కె.ఎస్ జవహర్ . రాష్ట్ర ప్రజల అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారి ఆశీస్సులను కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి వీర రాఘువులు, బూరుగుపల్లి శ్రీనివాస్ , పసలపూడి సుభాష్ చంద్రబోస్ వేగి సత్యనారాయణ (చిన్న) చవ్వాకుల సత్యనారాయణ బిక్కిన గోపి కొడవటి రాయుడు బొల్లా భాస్కర్ పాల్గొన్నారు.



# హిందూ పండుగలకు ఆంక్షలు పెట్టడం సరికాదు

## - పోలీసు యంత్రాంగం సహకరించాలి - బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ నగరంలో వినాయక మండపాలను ఏర్పాటు చేయు భక్త మండలి ఏర్పాట్లలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా దిగ్విజయంగా నిర్వహించడం కోసం ఈరోజు వరంగల్ ఏసిపి ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం గంట రవికుమార్ మాట్లాడుతూ చారిత్రాత్మక మన ఓరుగల్లు నగరంలో గత అనేక సంవత్సరాలుగా వినాయక చవితి పండుగను మత సామరస్యంతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరుగుతుంది. ఈ పండుగను యూత్ అసోసియేషన్లు , భక్తమండలి , కాలనీ సంఘాలు కమిటీలుగా ఏర్పడి వారి ప్రాంతాలలోని ప్రధాన కూడలిలో మండపాలను ఏర్పాటు చేసి, నవరాత్రులు పూజలు చేసి మన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. కావున వారి ప్రాంతాలలో ఏర్పాటు చేసే మండపాలకు ఎటువంటి అసౌకర్యం ఆటంకాలు జరగకుండా తగిన వసతులు కల్పించి భక్తి భావంతో వినాయక చవితి నవరాత్రులు దిగ్విజయంగా జరుగుటకు అన్ని విధాల సహకరించాలని భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా తరపున కోరడం జరిగింది. వారితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరిశంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకుల రఘునారెడ్డి, గడల కుమార్, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పోలేపాక మార్టిన్ లూథర్, జిల్లా కోశాధికారి కూచన



క్రాంతి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్, ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుదర్, జిల్లా నాయకులు పొట్టి శ్రీనివాస్ గుప్తా, ముంద్రాతి వెంకటేశ్వర్లు, కొంతం సంగీత్, సీతా నాగరాజు, వెనిశెట్టి రోహిత్, ధర్మపురి రామారావు, గబ్బేట ప్రవీణ్ పాల్గొన్నారు.

# కివి పాఠశాల యందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆ దేవదేవుడు శ్రీకృష్ణుడు యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని కరీమాబాద్ కివి పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. సుమారు 200 మంది బాలబాలికలు శ్రీకృష్ణ గోపిక వేషధారణలో వచ్చి ఆటపాటలతో ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొని పిల్లలు చాలా ఆనందించారు ప్రిన్సిపల్ దాస్ సతీష్ మూర్తి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి యొక్క విశిష్టతను ప్రాముఖ్యతను పిల్లలందరికీ వివరంగా తెలియచేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ పాఠశాల డైరెక్టర్ దాసిరజని విద్యార్థిని విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొనడం జరిగింది.



# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్వే లపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులనుసందర్శకులను అనుమతిం చవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల



జిల్లా
కలెక్టర్ డాక్టర్ సత్య శారద.
వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
అధికారులతో కలిసి నర్సంపేట డివిజన్లో పలు గ్రామాల్లో లో లెవల్ కాజ్ వే ల పరిశీలించిన కలెక్టర్.

అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకపేట శ్రీ వేణుగోపాల ఆలయంలో కృష్ణాష్టమీ వేడుకలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శనివారం రోజున ద్వారకాపేట లోని శ్రీ వేణుగోపాల వెంకటేశ్వర స్వామి %తీ% ఆలయంలో కృష్ణాష్టమీ వేడుకలు ఘనంగా జరిగాయి, ఆలయంలో ద్వారకా గోవిందుడికి పిల్లనగ్రోవి శ్రీకృష్ణ స్వామికి తులసి పూలమాలాలతో శత సహ్రాది పూజలు అర్చకులు శ్రీ ఆరుట్ల శ్రీధరాచార్యులు చేశారు అధిక సంఖ్యలో మహిళలు పూజల్లో పాల్గొన్నారు, ఆనంతరం వికాస తరంగిణి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీ భగవద్గీత పారాయణం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో మహిళలు భక్తులు వికాస తరంగిణి నర్సంపేట శాఖ బాధ్యులు భక్తులు పాల్గొన్నారు, అనంతరం తీర్ధ ఘోష్టి సాపాటు తొ కార్యక్రమం ముగిసింది.



# వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎన్నికల ప్రచారం ప్రారంభం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నేడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు వారి బృందం కలిసి వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి ఇతర వ్యాపారవేత్తలు, షేర్ హోల్డర్స్ నీ కలిసి వారు చేసిన బ్యాంకు అభివృద్ధిపై వారికి తెలియజేసి వారి యొక్క అమూల్యమైన ఓటును ప్రదీప్ రావు గారి ప్యానల్ కు వేయాలని కోరారు.

వీరితోపాటు ఎన్నికల్లో పోటీదారులు తోట జగన్నాథం, ముందాడ వేణుగోపాల్, చకీలం ఉపేందర్, కూరపాటి చంద్రమౌళి, వడ్నాల సదానందం, సత్య మోహన్, నీల మల్లేశం మరియు చాంబర్ సభ్యులు వ్యాపారులు పాల్గొన్నారు.



# బండారు దత్తాత్రేయ జీవిత గాధతో కూడిన ప్రజలే కదే నా ఆత్మ కథ పుస్తక ఆవిష్కరణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఓరుగల్లు సిటిజన్ ఫోరం వరంగల్ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా అతిరధ మహారధుల సమక్షంలో "ప్రజల కథే నా ఆత్మకథ" పేరుతో మాజీ కేంద్ర మంత్రి , హర్యానా మాజీ గవర్నర్ "శ్రీ బండారు దత్తాత్రేయ " యొక్క జీవిత చరిత్ర ఆవిష్కరించబడిన కార్యక్రమంలో పాల్గొని వారి స్వహస్తాలతో తీసుకోవడం జరిగింది. వారు సిద్ధాంత నిబద్ధతతో నిరంతరం దేశ సేవలో సమాజ కార్యంలో నిరాడంబరంగా జీవిస్తున్న ఆదర్శమూర్తి. హోదాలకు పదవులకు అతీతంగా మానవతా విలువలతో జీవనాన్ని కొనసాగించాలో జీవించి చూపించిన ప్రజా నాయకులు దత్తాత్రేయ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే వర్ణాల శ్రీరాములు, వన్నాల వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా భద్రకాళి అమ్మవారికి శ్రీకృష్ణ వేషధారణతో అలంకరణ



వరంగల్ నగరంలోని ప్రసిద్ధ శ్రీ భద్రకాళి దేవాలయం లో శనివారం శ్రీకృష్ణ అష్టమి సందర్భంగా అమ్మవారిని శ్రీకృష్ణ వేషధారినిగా అద్భుతంగా అలంకరించారు. శ్రావణ మాసం తోపాటు ఈరోజు శ్రీకృష్ణాష్టమి ఉన్నందున ఆలయంలో భక్తులు అమ్మవారి దర్శనం కోసం బారులు తీరారు.

# మేడారంను సందర్శించిన ఛత్తీస్ గఢ్ బిజెపి నేతలు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మేడారం జాతర ను ఛత్తీస్ గఢ్ రాష్ట్రం బిజెపి నాయకులు మేడారం సమ్మక్క సారలమ్మను శనివారం దర్శించుకున్నారు. బీజాపూర్ జిల్లా మాజీ అధ్యక్షుడు, బస్తర్ బిజెపి ఇన్ఛార్జి గుజ్జ వెంకట్ ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా బీజాపూర్ జిల్లా కమలం శ్రేణులు భారీ వాహన శ్రేణితో తల్లులను దర్శించుకున్నారు. బీజాపూర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు ఘాసి రామ్ నాగ్ , మాజీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు ముద్లియార్, పంచాయతీ అధ్యక్షురాలు జానకి కోర్సా , బిజెపి జిల్లా, మండల నాయకులు, యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అమ్మలను దర్శించుకున్నారు.





# స్వదేశీ జాగరణ మంచ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు

## - ఆర్ఎస్ఎస్ సంఘసంచాలక్ బొడ్డు శంకర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధిబీ నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సమావేశంలో నూతనంగా జిల్లా కమిటీని నియమించినట్లు ఆర్ ఎస్ ఎస్ జిల్లా సంఘసంచాలక్ బొడ్డు శంకర్ జీ ప్రకటించారు. జిల్లా సంయోజక్ గా మహేష్ రెడ్డి, సహ సంయోజక్ గా రాజేశ్వర్ గౌడ్, విచార విభాగ ప్రముఖ్ గా లింబాగౌడ్, మహిళా ప్రముఖ్ గా శైలేజ, సంపర్క్ ప్రముఖ్ గా మహేష్, సంఘర్షణ ప్రముఖ్ గా సంతోష్ నేత,పర్యావరణ ప్రముఖ్ గా ఆంజనేయులు, సహ పర్యావరణ ప్రముఖ్ గా నరేష్, శోధ్ ప్రముఖ్ గా దిలీప్, ప్రౌడ ప్రముఖ్ గా రాములు,యువ ప్రముఖ్ గా నవీన్ గౌడ్,ప్రచార ప్రముఖ్ గా గౌతమ్ లను నియమించారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ తెలంగాణ ప్రాంత సహ సంయోజక్ అశోక్ జీ, ఆర్ ఎస్ ఎస్ జిల్లా కార్యవాహ సంతోష్ రెడ్డి,ఇందూర్ విభాగ్ సహ సంయోజక్ రాజాగౌడ్, ప్రాంత యువ ప్రముఖ్ డా.రాహుల్, స్వదేశీ జాగరణ మంచ్ ప్రతినిధులు డా.యాలాద్రి తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

## - డీఎంఈ నరేంద్ర కుమార్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డీఎంఈ డాక్టర్? నరేంద్ర కుమార్ వైద్యులకు సూచించారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్? అజయ్ కుమార్?తో కలిసి శనివారం కామారెడ్డి జీజీహెచ్, దేవి ఆస్పత్రి, దోమకొండ సీహెచ్?సీ, భిక్కనూరు పీహెచ్?సీలను సందర్శించారు.

ఈ సందర్భంగా జీజీహెచ్?లో సీజనల్ వ్యాధుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పలు వార్డులను పరిశీలించారు. రోగుల వివరాలపై ఆరా తీశారు. ప్రజలకు మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చిన ప్రజలకు సకాలంలో వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం పట్టణంలోని దేవి ఆస్పత్రిని పరిశీలించారు. ఆ తర్వాత దోమకొండ సీహెచ్?సీ, భిక్కనూరు పీహెచ్?సీలను పరిశీలించి వైద్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డీఎంఈ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులపై వివరాలను తెలుసుకునేందుకు టీవీవీపీ, డీహెచ్?, డీఎంఈ, పబ్లిక్ హెల్త్ శాఖల ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో జిల్లా ఆస్పత్రి, ఒక ప్రైవేట్ ఆస్పత్రి, సీహెచ్?సీ, పీహెచ్?సీ విజిట్ చేయాల్సి ఉంటుందన్నారు. అందులో భాగంగానే కామారెడ్డికి రావడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్? చంద్రశేఖర్, జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్? వెంకటేశ్వర్లు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.




Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# బీజేపీ జిల్లా అధ్యక్షులు గోపి దంపతులకు వివాహ వార్షికోత్సవ సందర్భంగా ప్రత్యేక పూజలు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ అధ్యక్షులు రెడ్డబొయిన గోపి దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఈ సందర్భంగా రాజన్న దర్శనం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది వారికి ఆశీర్వాచనం చేసి వారికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది అని బీజేపీ నాయకులు తెలిపారు వారి వెంట సీనియర్ నాయకులు ప్రతాప రామక్రిష్ణ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ రేగుల శ్రీకాంత్ కుమ్మరి నరేష్ బీజేపీ నాయకులు తదితరులు ఉన్నారు.



# నిజాంసాగర్ ప్రాజెక్టులోకి భారీ ఇన్‌ఫ్లో

## - సింగూరు ప్రాజెక్టు ఐదు గేట్ల ద్వారా 43వేల క్యూసెక్కుల నీటి విడుదల

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీ వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. ప్రాజెక్ట్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అయిన సింగూరు ప్రాజెక్ట్ నుండి ఐదు గేట్ల ద్వారా 43 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు వచ్చి చేరే అవకాశం ఉంది. ప్రస్తుతం నిజాం సాగర్ ప్రాజెక్టు లోకి 19500 క్యూసెక్కుల వరద నీటి ప్రవాహం కొనసాగుతుందని నీటిపారుదల శాఖ ఈ ఈ సోలోమన్ తెలిపారు. ప్రాజెక్ట్ క్యాచ్ మెంట్ ఏరియా పరిధిలో భారీ వర్షాలు కురుస్తుండడంతో వరద ప్రవాహం పెరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు.



# స్త్రీ శక్తితో మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధ్యం

## - మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన స్త్రీ శక్తి మహిళలకు ఉచిత బస్సు పథకంలో భాగంగా పాడేరు నుండి బుసూపుట్ లో ఉచిత బస్సును మండల అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ ఉచిత బస్సు ఎక్కి మహిళలకు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి కొంతేరి జగత్రాయ్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా మారుమూల ప్రాంతంలో ఉచిత బస్సు వేయడం టీడీపీ కూటమి ప్రభుత్వం ఘనత అని ఎన్నికలో ఇచ్చిన మాట తప్పకుండా సూపర్ సిక్స్ అమలు చేయడం గొప్ప విషయమని మహిళలు వద్ద ఉచిత బస్సు పథకంపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిన టీడీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, మానవ వనరులశాఖామంత్రి నారా లోకేష్, లకు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వంలో తమకు ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని వారు అలాగే విద్యార్థినులకు, మహిళా ఉద్యోగులకు, చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవించే మహిళలకు స్త్రీ శక్తి పథకం ఒక వరం లాంటిదని అన్నారు. ఉచిత బస్సు పథకంతో మహిళలకు నెలకు కొందరికి రూ.500 నుంచి మొదలుకొని మరికొందరికి రూ.3 వేల వరకు ప్రయోజనం కలుగుతుందని మహిళలు తెలిపారన్నారు. గతంలో డ్వాక్రా, మెప్మా పథకాలు తీసుకువచ్చి మహిళలను ఆర్థికంగా ముందడుగు వేయించడంలోనూ, మహిళలకు రాజకీయంగా రిజర్వేషన్లు పెంచి అవకాశాలు కల్పించడంలోనూ, ఒకనాడు టాయిలెట్ సౌకర్యాలు లేని గృహాలకు మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మరుగుదొడ్లు నిర్మించడం వంటి కార్యక్రమాలు చేపట్టి, మహిళాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి అనితర సాధ్యమన్నారు. 30 ఏళ్ల కిందట దీపం పథకం లో గ్యాస్ కనెక్షన్లు అందించి నాటి మహిళలకు ఎంతగానో మేలు చేశారన్నారు. ఇప్పుడు దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారన్నారు. మహిళలకు మహిళలు అర్ధరాత్రి స్వతంత్రంగా, నిర్భయంగా సంచరించినప్పుడే పూర్తి స్వాతంత్రం లభించినట్లు అని పూజ్య బాపూజీ పలుకులకు నిదర్శనంగా మహిళల ఆర్థిక సామాజిక రాజకీయ అభివృద్ధికి కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు ప్రజల్లో మంచి ఆదరణ లభిస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండలఅధ్యక్షురాలు కె సన్యాసమ్మ, ప్రధాన కార్యదర్శి కె జాగత్రాయ్,వనభసింగ్ పంచాయతీ సర్పంచ్ వి లక్ష్మణ్, పి ఏ సి ఎస్ చైర్మన్ ఎస్ బాబూజీ,తెలుగు యువత మండల అధ్యక్షులు ఎం చిన్ని, ఉపకార్యదర్శిలు బి రామారావు,వి గణపతి,యువత ఉప అధ్యక్షులు కె సూర్యనారాయణ,వార్డు నెంబర్ కె బలరాం,మాజీ సర్పంచ్ వి మంగళన్న, బూత్ ఇంచార్జ్ కె మీనరావు, కె అద్దు, కె జలంధర్,ఎం పద్మ,వి స్వన్న, ఎం స్వర్ణ, వి మహేశ్వరి, ఎం కాంతమ్మ, కె దోయిమోతి, పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ పనులను పరిశీలించిన స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ మదన్ మోహన్ సదాశివనగర్ మండలంలోని తిర్మానపల్లి, కల్వరాల్, పద్మజీవాడి, మోడేగావ్, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే గారు, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలియజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ గారు మాట్లాడుతూ పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ గారిని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానం లో నిలిపెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. కల్వరాల్ గ్రామంలో శ్రీ కృష్ణ దేవాలయ సందర్శనశ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ కల్వరాల్ గ్రామంలోని శ్రీ కృష్ణ దేవాలయాన్ని సందర్శించారు. దేవాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులతో కలసి



పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించనున్న ఫంక్షన్ హాల్‌కు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ఫంక్షన్ హాల్ నిర్మాణం ద్వారా గ్రామస్థులకు సమూహ కార్యక్రమాలు నిర్వహించేందుకు మంచి వేదికగా నిలుస్తుందని ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలి

## - కామారెడ్డి టౌన్ ఇనస్పెక్టర్ నరహరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలని పట్టణ సిఐ నరహరి తెలియజేశారు.

వినాయక మండపాల నిర్వాహకులు బాధ్యతాయుతంగా, తప్పనిసరిగా పోలీస్ శాఖ అనుమతి పొందాలి.

మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారి పై కఠిన చర్యలు కామారెడ్డి పట్టణ వినాయక మండప నిర్వహకులకు ఇప్పటికే అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.వినాయక చవితి మరియు నవ రాత్రులు, శోభయాత్ర ప్రశాంతమైన వాతావరణంలోజరుపుకోవాలని తెలిపారు. కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఇనస్పెక్టర్ ఆధ్వర్యంలో అయ్యప్ప ఫంక్షన్ హాల్ నందు శనివారం నిర్వహించిన సమావేశంలో సూచనలు పలు చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాబోయే వినాయక చవితి వేడుకలను హిందూ మిత్రులు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని , వినాయక మండపాల నిర్వాహకులు కచ్చితంగా పోలీస్ శాఖ అనుమతి పొందాలన్నారు. 1. గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించే ప్రతి గణేష్ మండలి వారు విధిగా పోలీస్ శాఖ నుండి ముందుగా ఆన్ లైన్ లో లింక్ https://policeportal.tspolice.gov.in/index.htm ద్వారా దరఖాస్తు చేసి అనుమతి తీసుకోవలెను. అనుమతి కొరకు దరఖాస్తు చేయునపుడు, విగ్రహం ఎత్తు, విగ్రహాన్ని ప్రతిష్టించే తేది, నిమజ్జనం తేది మరియు మండలి యొక్క ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ల వివరాలు సమర్పించ వలెను. 2. గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా ప్రశాంతయుత వాతావరణంలో నిర్వహించుకోవాలి. 3. గణేష్ విగ్రహాలను ప్రధాన రహదారులు, ప్రజలు తిరిగే రోడ్లపై మరియు కాలిబాటల పైన ప్రతిష్టించరాదు. వాహనదారులకు, ప్రజలకు, ట్రాఫిక్ కు ఎలాంటి అడ్డంకులు కలిగించవద్దు. 4. గణేష్ మండపాలలో తొమ్మిది రోజుల పాటు విద్యుత్ సరఫరా కోసం సంబంధిత విద్యుత్ శాఖ ద్వారా అవసరమైన అనుమతులు తీసుకోవాలి. విద్యుత్ అధికారుల సూచనలు పాటిస్తూ అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలి. 5. గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొనే భక్తుల వాహనాలను పార్కింగ్ కొరకు తగినంత దూరంలో, నిర్దేశించిన ప్రదేశాలలో ఉంచే విధంగా అవసరమైన ఏర్పాట్లు చేయాలి. 6. మండపాల వద్ద తగిన సంఖ్యలో అవసరమైన వరకు స్థానిక, సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించి వారు భక్తులను క్రమబద్ధీకరించే విధముగా చూసుకోవాలి. 7. గణేష్ మండపం దగ్గర మత్తు పదార్థములు సేవించడం, జూదం ఆడటం, ఇతర అసాంఘిక కార్యక్రములు చేయకూడదు. అలా ఎవరైనా చేస్తే కఠిన



చర్యలు తీసుకోవడం జరుగుతుంది. 8. గణేష్ మండపాలను జాగ్రత్తగా చూసుకొనుటకు రాత్రి సమయంలో కనీసం ఇద్దరు లేదా ముగ్గురు సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లు ఉండే విధంగా చూసుకోవాలి. 9. సమస్యాత్మక ప్రాంతాల్లో విగ్రహ ప్రతిష్ట, మండపము వద్ద జరుగే కార్యక్రమములు పోలీసు వారు తెలిపిన నిబందనలకు లోబడి ఉండునట్లు చూసుకోవాలి. 10. గణేష్ మండపాల వద్ద జరుగు కార్యక్రమములు ఎట్టి పరిస్థితుల్లో రోడ్డుపై వెళ్లే ప్రజలు, వాహన దారులకు అసౌకర్యము కలిగించకుండా చూసుకోవాలి. 11. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్పీకర్లను తక్కువ సౌండ్ తో రాత్రి 10-00 గంటల వరకు మాత్రమే వినియోగించాలి. ముఖ్యంగా భారీ శబ్దంతో ఉండే లౌడ్ స్పీకర్లు, డి.జె. సౌండ్ సిస్టమ్స్ వినియోగించరాదు. అదే విధంగా పాఠశాల, కళాశాల, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాలకు, ప్రార్థనా మందిరాలకు ఇబ్బంది కలిగే విధంగా ఉండరాదు. 12. రాత్రి సమయంలో తనిఖీ చేయడానికి, పెట్రోలింగ్ కు వచ్చే పోలీస్ అధికారులతో మండపాల వద్ద ఉండే వాలంటీర్లు అడిగిన సమాచారం ఇవ్వడంతో పాటు పోలీసులతో సహకరించాలి. ఎలాంటి ఇబ్బంది ఏర్పడినా, ఏదైనా విషయం, సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా లేదా సంబందిత పోలీస్ స్టేషన్లలో సమాచారం ఇవ్వాలి.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడినా, నిబంధనలు అతిక్రమించినా సంబంధిత వ్యక్తులపై చట్ట పరమైన చర్యలు తీసుకోబడును.ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై లు నరేష్, శ్రీరామ్, వినయ్ సాగర్, రాజారాం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పాల్గొన్న పలువురు నాయకులు - బిజెపి నాయకులు మాణిక్ రావు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండలంలోని గార్బుల్ గ్రామంలో అష్టమి సందర్భంగా మాణిక్ రావు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ముఖ్య అతిథి పరమ పూజలు శ్రీధర్ బాబా మరియు శ్రీకృష్ణ సంఘ సభ్యులు అధ్యక్షులు శ్యాం రావు ఉపాధ్యక్షులు రాజేశ్వరరావు కార్యదర్శి సురేష్ సెక్రెటరీ పురుషోత్తం సలహాదారులు రామారావు దేవదాస్ సంగారావు గోవర్ధన్ కృష్ణమూర్తి కృష్ణయ్య సేటు చక్రధర్ భూమ్ రావు ప్రవీణ్ మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది గోపాల కాలువలు ఉట్టి కొట్టడం ఊరేగింపు జరుపుకోవడం జరిగింది.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేసిన ప్రభుత్వ విప్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో అర్హులైన 41 మంది లబ్ధదారులకు 14 లక్షల 07 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు

# జాతీయ పురస్కారానికి డాక్టర్ బాలు

## న్యూఢిల్లీలో పురస్కారాన్ని అందజేయనున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం దేశంలోనే అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించడం, వ్యక్తిగతంగా 77 సార్లు రక్తదానం చేసినందుకు గాను ఐవిఎఫ్ జాతీయ పురస్కారాన్ని 19 వ తేదీ మంగళవారం రోజున లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మరియు కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మెఘవాల్ చే న్యూఢిల్లీలోని హెూటల్ ది అశోక్ లో అందుకోవడం జరుగుతుందని అని తెలియజేశారు.

ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన ఐవీఎఫ్ జాతీయ అధ్యక్షులు అశోక్ అగర్వాల్, సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా,జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఐదో వార్డులో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలో గల (5)వార్డ్ గండిమాసానిపేట్ లో చిన్నారులతో కలిసి చిన్ని కృష్ణుడు గోపికల వేషధారణలతో గ్రామం లో పెద్దలు,మహిళలు యువకులు చిన్నారులు పాల్గొన్ని శ్రీకృష్ణజన్మష్టమి వేడుకలను భక్తి కీర్తనలతో ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# 19న కామారెడ్డి లో జరిగే ఏచూరి సంస్మరణ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాక

## - జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఈనెల 19 మంగళవారం రోజున సిపిఎం పార్టీ అఖిలభారత మాజీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంస్మరణ సభ కామారెడ్డి పట్టణంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జరుగుతున్నదని దీనికి ముఖ్యఅతిథిగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ హాజరవుతున్నారని కావున ఇట్టి కార్యక్రమాన్ని జిల్లాలోని పార్టీ కార్యకర్తలు పార్టీ శాఖ కార్యదర్శులు సభ్యులు పార్టీ శ్రేణులు రైతులు కార్మికులు విద్యార్థి యువజనులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చంద్రశేఖర్ కోరారు. పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్ రాములు కూడా హాజరవుతున్నారని తెలిపారు. సీతారాం ఏచూరి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మాత్రమే నాయకుడిగా కాకుండా ప్రపంచ కమ్యూనిస్టు పార్టీలకు ఒక దిక్సూచి లాగా మార్గదర్శిలాగా పనిచేశాడని అన్నారు. దేశం కోసం దేశ ప్రజలు రైతాంగం కార్మికుల కోసం అట్లాగే ప్రపంచ కార్పొరేట్ వ్యవస్థకు వ్యతిరేకంగా సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా అనేక పోరాటాలని నిర్మించిన వ్యక్తి అని భారత పార్లమెంటులో ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు అందుకున్నాడని పార్లమెంటు ఉద్దేశించి ఏచూరి చేసిన ప్రసంగం దేశ భవిష్యత్తుకు యువతరానికి మార్గదర్శిలాగా పనిచేస్తుందని తెలిపారు.

ఆయన లేని లోటు తీర్చలేనిదని ఏచూరి కి నివాళులు అర్పించడం అంటే ఆయన చూయించిన బాటలో ముందుకెళ్లడమేనని తెలిపారు. విద్యార్థి దశలోనే ఢిల్లీలోని చరిత్ర ఆత్మక జేఎన్యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా గెలిచి అనేక విద్యార్థి ఉద్యమాలను నిర్మించిన వ్యక్తిగా ఎమర్జెన్సీ సమయంలో అరెస్టులకు భయపడకుండా ఇందిరా గాంధీ ఇంటి ముందు ధర్నా నిర్వహించి జేఎన్యూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేశాడు కాబట్టి అంతటి మహనీయుని మనం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన బాటలో నడవాలని 19న జరిగే కార్యక్రమాన్ని జిల్లాలోని రైతులు కార్మికులు యువజనులు అట్లాగే ఏచూరి అభిమానులు అందరు కూడా హాజరై విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ కామారెడ్డి జిల్లా కమిటీ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు వెంకట్ గౌడ్ మొతీరాం నాయక్ కొత్త నరసింహులు అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భారీ వర్షాల కారణంగా డిగ్రీ కళాశాల ప్రహరీ గోడ కూలిపోయింది

## - 14వ వార్డు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

వర్షాల కారణంగా కామారెడ్డి డిగ్రీ కళాశాలకు సంబందించిన గోడ కర్షక్ బీ.ఈడి వెనుక సైడ్ గోడ కూలీ పోయింది. ఇప్పటి వరకు మూడుసార్లు కూలీ పోవడం వల్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతి ఏడాది ఇలాంటి పరిస్థితి వస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా కూలిన గోడను సందర్శించారు. గోడ కూలడంతో సత్వరమే మున్సిపల్ అధికారులకు, డిగ్రీ కళాశాల, శిశు మందిర్ సిబ్బందికి సమాచారం అందించారు. సత్వరమే సహాయక చర్యలు చేపట్టాలని మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియా కోరారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ కుమార్ కు ఫోన్ లో వివరించగా, సోమవారం సాయంత్రం 6గంటలకు సమావేశం అయి పూర్తి స్థాయి పరిష్కారం చేయాలనీ కోరారు. ఈ సమావేశంకు డిగ్రీ, కర్షక్ కళాశాల, శిశు మందిర్, కాలనీ వాసులు సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నారు. ఘటన స్థలంకు చేరిన డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్స్పాల్ కిష్టయ్యను కాకతీయ నగర్ కాలనీ వాసులు, 14వ వార్డ్ ప్రజలు నిలదిశారు. డిగ్రీ కళాశాల, కర్షక్ బీ.ఈడి కళాశాల, శిశు మందిర్ తీరు పట్ల కాకతీయ నగర్ కాలనీ, 14వ వార్డ్ ప్రజలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తు ఆందోళన చేశారు.



# కామారెడ్డి చెరువు అలుగు నిండి ఉప్పొంగి ప్రవహిస్తుంది

## - తిలకించేందుకు తరలివస్తున్న ప్రజలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కామారెడ్డి పెద్ద చెరువు ఉధృతంగా ప్రవహిస్తోంది. చెరువు అలుగు నిండి ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో చెరువు అందాలను వీక్షించేందుకు సందర్శకులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. చెరువు వద్ద నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో చెరువు నీటిలోకి వెళ్లకుండా పోలీసులు బారికేడ్లు ఏర్పాట్లు చేశారు. దూరం నుంచి మాత్రమే చెరువును వీక్షించేందుకు పోలీసులు అనుమతినిస్తున్నారు. చెరువు నీటి ప్రవాహం ఎక్కువ కావడంతో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. మున్సిపల్ కమిషనర్, ఇరిగేషన్ అధికారులు చెరువును పరిశీలించారు. ప్రజలు చెరువు లోపలికి వెళ్లవద్దని సూచించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటికే పోలీస్ శాఖ ప్రజలకు జాగ్రత్తలు సూచించింది. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఎప్పటికప్పుడు పోలీసు సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సైతం పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ అధికారులను అలర్ట్?గా ఉండాలని ఆదేశించారు. కామారెడ్డి మండలం గర్గుల్ నుంచి కన్నాపూర్ వెళ్లే దారిలోని వాగు నిండిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాంతో ఆ దారిని పోలీసులు మూసివేశారు. రామారెడ్డి గంగమ్మ వాగును ఎస్పీ ఇప్పటికే పరిశీలించి ప్రజలకు జాగ్రత్తలు సూచించారు.






# షబ్బీర్ అలీ చొరవ తో 100 కెవి ట్రాన్స్ఫార్మర్ బిగింపు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీబీపేట్ మండలంలోని తూజాల్ పూర్ గ్రామంలో వ్యవసాయపు బోర్లకు విద్యుత్ సరఫరా చేసే ఎస్ ఎస్ 20 లో గల 63 కెవి ట్రాన్స్ఫార్మర్ లో ఓల్టేజి సమస్య అధికంగా ఉండడంతో మోటార్లు కాలిపోతూ రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే ఎస్.ఈ. శ్రావణ్ కుమార్ తో మాట్లాడి 100కెవి నూతన ట్రాన్స్ఫార్మర్ మంజూరు ఇప్పించారని శుక్రవారం రోజున ట్రాన్స్ఫార్మర్ బిగింపచేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతులు పడుతున్న లో ఓల్టేజి ఇబ్బందులు తెలుపగానే సత్వరమే సమస్య తీర్చిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ కిషన్, రైతులు చంద్రాగౌడ్, తలారి ప్రభాకర్, శంకర్, దేవి, రాములు, రంజిత్ గౌడ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# కుక్కను తప్పించబోయి డివైడర్ ను ఢీకొన్న కారు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కుక్కను తప్పించబోయి డివైడర్?ను కారు ఢీకొన్న ఘటన భిక్కనూరు మండలం బీటీఎస్ చౌరస్తా వద్ద శనివారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా కమ్మర్ పల్లికి చెందిన రాజశేఖర్ బతుకు దెరువు నిమిత్తం ఖతర్ వెళ్లాడు. తిరిగి స్వదేశానికి వస్తున్న రాజశేఖర్ ను తీసుకురావడానికి అతని బంధువులు శుక్రవారం రాత్రి కారులో ఎయిర్ పోర్టుకు వెళ్లారు. శనివారం తెల్లవారుజామున ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి భిక్కనూరు మండలం బీటీఎస్ చౌరస్తా వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న కుక్కను తప్పించబోయిన డ్రైవర్ కారును డివైడర్ ను ఢీకొట్టాడు. వేగంగా వస్తున్న కార్డు డివైడర్ ను ఢీకొట్టడంతో కారు ముందుభాగం నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో రాజశేఖర్ సహా అతని బంధువులు ఆర్మూర్ మండలం పిప్రి గ్రామానికి చెందిన లక్ష్మీ, సాయికుమార్, ఆర్మూర్ రాంనగర్ కు చెందిన సాయికుమార్, బడా భీంగల్ కు చెందిన మహిపాల్ (కారు డ్రైవర్) లకు గాయాలయ్యాయి. వెంటనే వీరిని చికిత్స నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన

## - ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి ఎస్సై బొజ్జ మహేష్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి**

గణేష్ నవరాత్రుల సందర్భంగా పండుగ సాఫీగా, శాంతియుతంగా జరగడానికి ఎల్లారెడ్డి సిఐ, ఎస్సై ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పండుగ ప్రారంభానికి ముందు, పండుగ జరుగుతున్న సమయంలో, అలాగే గణేష్ విగ్రహాల నిమజ్జన సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాలను విపులంగా చర్చించారు. అన్ని నిర్వాహకులు పోలీస్ విభాగానికి సహకరించాలని, పండుగను శాంతియుతంగా నిర్వహించేందుకు సహకరించాలని ఎల్లారెడ్డి పోలీసులు కోరారు.



# జూదగాలపై ఉక్కు పాదం మోపుతున్న ఎల్లారెడ్డి పోలీసులు

## జూదమాడితే కఠిన చర్యలు తీసుకోబడును ఎస్ఐ బొజ్జ మహేష్

శనివారం సాయంత్రం ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామ శివారులో జూదం జరుగుతున్నట్లు అందిన సమాచారంతో ఎల్లారెడ్డి పోలీసులు దాడి నిర్వహించారు. ఈ దాడిలో 14 మంది వ్యక్తులు జూదం ఆడుతున్నట్లు గుర్తించారు.

పోలీసులను గమనించి 4 మంది పారిపోయారు, మిగిలిన 10 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద నుండి 10 మొబైల్ ఫోన్లు, 11 మోటార్ సైకిళ్లు, ?43,150 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తెలిపారు. మండలంలో ఎవరైనా చట్టవ్యతిరేక పనులు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# భారీ వర్షంలో కూడా రామారెడ్డి మండలం లో ఎమ్మెల్యే పర్యటన

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**

ఎల్లారెడ్డి నియోజకవర్గం లోని రామారెడ్డి మండలంలోని కన్నాపూర్, కన్నాపూర్ తండా, పోసానిపేట్ గ్రామలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు నేరుగా లబ్దిదారులతో మాట్లాడి ఏమైనా ఇబ్బందులు ఉంటే నేరుగా అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. ఎంటువంటి సమస్య అయినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు.

అనంతరం ఏకదటిగా కురుస్తున్న వర్షానికి కన్నాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జి పై నుండి రాకపోకలు నిలిచిపోతే ఎమ్మెల్యే గ్రామస్థులతో కలిసి బ్రిడ్జి ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.



# బిజెపి పట్టణ శాఖభారత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి వర్ధంతి వేడుకలు

## బీజేపీ వేములవాడ పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

భారత మాత మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన పట్టణ బిజెపి శాఖ ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ రెండు ఎంపీల తోటి ప్రారంభమైన జైత్రయాత్రను ముందుండినడిపిన మహనీయుడు నేడు 400 సీట్ల జైత్ర యాత్రలో కొనసాగడానికి బాటలు వేసిన మహనీయుడు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగిందని తెలియజేశారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ అఖండ భారతం నేడు అన్ని దేశాలతో పోటీపడుతూ మోడీ నేతృత్వంలో ముందుకు పోవడానికి ఎంతో కృషి చేసిన మహనీయుడు గొప్ప రాజకీయవేత్త అటల్ బీహార్ వాజ్ పేయి వర్ధంతి ఘనంగా నివాళులు అర్పించి నిర్వహించడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ వాసు మల్లేశం యాదవ్ బచ్చు వంశీ రేగుల శ్రీకాంత్ బిల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు



# ఆకలిగొన్న వానికి అన్నం పెట్టడం వంద మందిరాలు కట్టిన పుణ్యానికి సమానం

## బిజెపి నాయకులు పైడి ఎల్లారెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి:**




ఎల్లారెడ్డి నియోజకవర్గం సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో ఉన్నటువంటి శ్రీ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నా రాజులు బిజెపి జిల్లా జనరల్ సెక్రెటరీ రవీందర్ రావు మండల అధ్యక్షులు కుంట రామిరెడ్డి విట్టల్ రెడ్డి జైపాల్ రెడ్డి గంగారెడ్డి రామ కృష్ణ రెడ్డి మండల నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# పాక్ సీనియర్ క్రికెటర్ల జీతాలు కట్!!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్?లను కోల్పోతుంది. రీసెంట్?గా వెస్టిండీస్?తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్?గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి.ప్రస్తతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది. గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్?కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే  సెంట్రల్ కాంట్రాక్ట్?లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్?ను నిలిపివేయాలని పాక్? బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు! బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్‌కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్?కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ. 6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు.అయితే కొన్నినెలలుగా %్రజదీ% ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్‌షిప్ బడ్జెట్ కూడా పెరిగింది. కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్?లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్?లు హైబ్రిడ్ మోడ్?లో ఆడింది. తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్?ల సిరీస్? కోల్పోయింది. విండీస్?పై వన్డే సిరీస్? కోల్పోవడం పాక్?కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్?లో పాక్ తొలి మ్యాచ్?లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్? కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడంమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది.ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్?లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్?ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్?లు ఆడింది. అందులో 7 మ్యాచ్?లు నెగ్గగా, మరో 7 మ్యాచ్?లు ఓడింది. ఇక రీసెంట్?గా బంగ్లాదేశ్, వెస్టిండీస్‌పై ఓటమి పీసీబీని మరింతం కోపానికి గురి చేసింది.





## మ్యాక్స్‌వెల్ విధ్వంసకర బ్యాటింగ్

సొంతగడ్డపై సౌతాఫ్రికాతో జరిగిన మూడు టీ20ల సిరీస్‌ను ఆస్ట్రేలియా కైవసం చేసుకుంది. శనివారం జరిగిన ఆఖరి టీ20లో గ్లేన్ మ్యాక్స్‌వెల్(36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 62 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో 2 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ గెలుపుతో మూడు టీ20ల సిరీస్‌ను ఆసీస్ 2–1తో కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లకు 172 పరుగులు చేసింది.బ్రెవిస్(26 బంతుల్లో ఫోర్,6 సిక్స్‌లతో 53) హాఫ్ సెంచరీతో రాణించగా.. రాసీ వాన్ డెర్ డస్సెన్(26 బంతుల్లో 3 ఫోర్లతో 38 నాటౌట్), రిస్టన్ స్టబ్స్(23 బంతుల్లో 2 ఫోర్లతో 25) రాణించారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు. ఆసీస్ బౌలర్లలో నాథన్ ఎల్లిస్(3/31) మూడు వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్(2/30), ఆడమ్ జంపా(2/24) రెండేసి వికెట్లు పడగొట్టారు.అనంతరం ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లకు 173 పరుగులు చేసి గెలుపొందింది. గ్లేన్ మ్యాక్స్‌వెల్‌తో పాటు మిచెల్ మార్ష్(37 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్స్‌లతో 54) హాఫ్ సెంచరీతో రాణించాడు. సౌతాఫ్రికా బౌలర్లలో కగిసో రబడా(2/32), క్వేన్ మఫకా(2/36) రెండేసి వికెట్లు తీయగా.. కోర్బిన్ బోచ్(3/26) మూడు వికెట్లు పడగొట్టాడు.చివరి 12 బంతుల్లో ఆసీస్ విజయానికి 12 పరుగుల అవసరం కాగా.. కోర్బిన్ బోచ్ సంచలన బౌలింగ్‌తో ఉత్కంఠ రేపాడు. 19వ ఓవర్‌లో బెన్ ద్వార్షాయిస్(1), నాథన్ ఎల్లిస్(0)లను ఔట్ చేసిన బోచ్ రెండు పరుగులు మాత్రమే ఇచ్చాడు. దాంతో ఆఖరి ఓవర్‌లో ఆసీస్ విజయానికి 10 పరుగులు అవసరమై మ్యాచ్ ఉత్కంఠగా మారింది.



## చెన్నై సూపర్ కింగ్స్ పై అశ్విన్ ఆరోపణలు

స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చేసిన ఆరోపణలను 'అసత్యం' అని చెన్నై సూపర్ కింగ్స్ కొట్టిపారేసింది. %ఖూా% 2025లో డెవాల్డ్ బ్రెవిస్‌ను సంతకం చేయడానికి %జూఖ% ఫ్రాంచైజీ సీక్రెట్‌గా ఎక్కువ డబ్బులు ఇచ్చిందని అశ్విన్ సంచలన ఆరోపణలు చేశాడు. వాస్తవానికి, చెన్నై జట్టుకు గుర్జపనీత్ సింగ్ స్థానంలో ప్లేయర్ కావాలి, అతని స్థానంలో గత సీజన్‌లో డెవాల్డ్ బ్రెవిస్ ను సీఎస్కే తీసుకుంది. చాలా జట్లు ఈ యువ దక్షిణాఫ్రికా బ్యాటర్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవాలని కోరుకున్నాయి. కానీ చెన్నై సూపర్ కింగ్స్ ఎక్కువ డబ్బులు ఆఫర్ చేసి సఫారీ బ్యాటర్ డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకుందని అశ్విన్ ఆరోపించాడు. దీనిని సోషల్ మీడియాలో 'మోసపూరిత ఒప్పందం' అని కూడా పేర్కొన్నాడు. అశ్విన్ చేసిన ఆరోపణలను తప్పు అని చెన్నై సూపర్ కింగ్స్ సోషల్ మీడియా పోస్ట్ ద్వారా తేల్చింది. %శ%లో పోస్ట్ చేస్తూ, %జూఖ% ఫ్రాంచైజీ ఇలా రాసుకొచ్చింది. "డెవాల్డ్ బ్రెవిస్ %ఖూా% ప్లేయర్ రెగ్యులేషన్స్ 2025–2027, క్లాజ్ 6.6 ప్రకారం రీప్లేస్‌మెంట్ ప్లేయర్‌గా అగ్రిమెంట్ చేసుకున్నాడు. దాంతో బ్రెవిస్‌ను నిబంధనలను అనుసరించి సంతకం చేశారని ఫ్రాంచైజీ నిర్ధారించింది." 2025లో జట్టు డెవాల్డ్ బ్రెవిస్‌ను 2.2 కోట్ల రూపాయలకు తమ జట్టులో చేర్చుకుంది. గుర్జపనీత్ సింగ్‌ను వేలంలో కొనుగోలు చేసిన మొత్తం సైతం ఇదే. %ఖూా%లో రీప్లేస్‌మెంట్ నిబంధనల ప్రకారం, గాయపడిన ఆటగాడికి బదులుగా వేలంలో కొనుగోలు చేసిన దానికంటే ఎక్కువ మొత్తం ఏ ప్లేయర్‌కు ఇవ్వకూడదు. అదే సమయంలో, ఒక ఆటగాడిని సీజన్ మధ్యలో రీప్లేస్‌మెంట్‌గా తీసుకువచ్చినా, జట్టు మిగిలిన మ్యాచ్‌ల ప్రకారం ఆటగాడికి లభించే మొత్తంలో కోత విధించనున్నారని తెలిసిందే. తన యూట్యూబ్ ఛానెల్‌లో రవిచంద్రన్ అశ్విన్ మాట్లాడుతూ, " %ఖూా% 2025 రెండవ భాగం చాలా బాగుంది. డెవాల్డ్ బ్రెవిస్ కోసం 2–3 జట్లు ప్రయత్నించాయి. కానీ వారు ఎక్కువ డబ్బులు ఇవ్వడానికి సిద్ధంగా లేరు. దాంతో రంగంలోకి దిగిన %జూఖ% బ్రెవిస్‌తో సంతకం చేసుకుంది. బ్రెవిస్ డిమాండ్ ఏమిటంటే, 'నేను ఇప్పుడు జట్టులో చేరి బాగా ఆడుతున్నాను, కాబట్టి నాకు మరింత డిమాండ్ పెరిగింది. అందువల్ల, నాకు డిమాండ్ తగ్గట్లుగా డబ్బు ఇవ్వాలి.' అని కోరాడు. యువ ఆటగాడితో బేరసారాలు చేసిన మాజీ ఛాంపియన్ సీఎస్కే డెవాల్డ్ బ్రెవిస్‌ను తమ ఫ్రాంచైజీలో చేర్చుకోవడంలో విజయం సాధించింది. దాని ఫలితంగా %జూఖ% జట్టు బ్రెవిస్ రూపంలో ఒక బెస్ట్ ప్లేయర్‌ను పొందింది. కానీ రూల్స్ విరుద్ధంగా అతడికి రీప్లేస్‌మెంట్ అయిన ఆటగాడికి ఇచ్చే దాని కంటే సీఎస్కే ఎక్కువ చెల్లించి రూల్స్ బ్రేక్ చేసింది. బెస్ట్ ప్లేయర్‌ను సైతం దక్కించుకోవడంలో సఫలమైందని' అశ్విన్ పేర్కొన్నాడు. అయితే అశ్విన్ నిరాధార ఆరోపణలు చేశాడని సీఎస్కే మేనేజ్‌మెంట్ ఘాటుగా స్పందించింది.

## ఆసియా కప్?లో గిల్?కు నో ఛాన్స్?!

2025 ఆసియా కప్?కు సమయం దగ్గరపడుతోంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నీ ప్రారంభమై, 28న ఫైనల్?తో ముగుస్తుంది. ఈ టోర్నీకి యూఏఈ వేదిక కానుంది. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా జట్టు ఎంపికపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అటు సెలక్టర్లకు సైతం జట్టు ఎంపిక సవాల్?గా మారనుంది. దీంతో జట్టు ఎలా ఉండనుంది? ఎవరెవరు చోటు దక్కించుకోనున్నారు? అవేవి ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలెక్షన్ కమిటీ ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ఆసియా కప్?కు టీమ్‌ఇండియా జట్టును ప్రకటించే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అయితే యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్‌కు ఈ ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్?లో చోటు దక్కకపోవచ్చని క్రీడా వర్గాల్లో టాక్ వినిపిస్తుంది. ఇటీవల ముగిసిన అండర్సన్– తెందుల్కర్ సిరీస్?లో ఇంగ్లాండ్?పై గిల్ అద్భుతంగా రాణించాడు. ఈ సిరీస్?లో అతడే టాప్ స్కోరర్. నాలుగు సెంచరీలు సహా 754 పరుగులు చేశాడు. అటు రోహిత్ రిటైర్మెంట్ తర్వాత కెప్టెన్? నియమితుడైన గిల్, సారథిగానూ ఆకట్టుకున్నాడు. అలా బ్యాటర్?గా, కెప్టెన్?గా రాణించినా గిల్?కు ఆసియాకప్‌లో మాత్రం ఆడే అవకాశం దక్కకపోవచ్చని తెలుస్తోంది. ప్రస్తుతం టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్. అతడి సారథ్యంలో గత కొన్ని సిరీస్?ల్లో టీమ్‌ఇండియా రాణిస్తోంది. అందుకే టీ20 జట్టులో ప్రయోగాలు చేయడానికి బీసీసీఐ సెలెక్టర్లు మొగ్గు చూపడం లేదట. టీ20ల్లో అభిషేక్ శర్మ, సంజు శాంసన్ రాణిస్తున్నారు. ఈ జోడీ అద్భుత ఆరంభాలు అందిస్తుంది.అందుకే ఓపెనింగ్ జోడీని సెలెక్టర్లు మార్చే సాహసం చేయడం లేదని తెలుస్తోంది. మిడిలార్డర్ కూడా పటిష్ఠంగానే ఉంది. సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, రింకు సింగ్? ఉన్నారు. దీంతో మిడిలార్డర్?లో కూడా పోటీ తీవ్రంగా ఉంది. అందుకే శుభ్‌మన్ గిల్ పేరును ఆసియా కప్? జట్టుకు పరిశీలించకపోవచ్చు! గిల్?తోపాటు యశస్వీ జైస్వాల్‌కు కూడా మొండి చెయ్యి ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అతడిని ప్రస్తుతం రెడ్ బాల్ క్రికెట్ మీద ఎక్కువ దృష్టి పెట్టమని సెలెక్టర్లు సూచించినట్లు ప్రచారం సాగుతోంది. అలాగే శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్‌కు కూడా ఈ ఆసియా కప్? జట్టులో స్థానం దక్కకపోవచ్చు.

## కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

### - మరోసారి అదరగొట్టిన డెవాల్డ్ బ్రెవిస్

సౌతాఫ్రికా యువ సంచలనం డెవాల్డ్ బ్రేవస్ క్రికెట్ ప్రపంచాన్ని ఒక ఊపు ఊపేస్తున్నాడు. ఈ 22 ఏళ్ల యువ ఆటగాడు ఇప్పుడు ఆస్ట్రేలియాపై మూడో టీ20 మ్యాచ్‌లో మరో విధ్వంసక హాఫ్ సెంచరీ సాధించాడు. కేవలం 26 బంతుల్లోనే 53 పరుగులు చేసి, తనదైన స్టైల్లో ఆస్ట్రేలియా బౌలర్లను ఉతికి ఆరేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో ఏకంగా 6 భారీ సిక్సులు కొట్టడం విశేషం. జూనియర్ ఏబీ డివిలియర్స్ అని పిలుచుకునే బ్రేవస్, ఇదే సిరీస్‌లో ఇంతకుముందు ఓ సెంచరీ కూడా సాధించాడు. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా మధ్య మూడో, చివరి టీ20 మ్యాచ్ కైర్న్స్ మైదానంలో జరిగింది. ఈ సిరీస్ 1–1తో సమంగా ఉండటంతో, ఈ మ్యాచ్ ఇరు జట్లకు కీలకంగా మారింది. మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా జట్టు కేవలం 49 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అలాంటి క్లిష్ట సమయంలో నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన బ్రేవస్ మొదట నెమ్మదిగా ఆడాడు. తన మొదటి 10 బంతుల్లో కేవలం 11 పరుగులు మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత గేర్ మార్చి, తర్వాతి 16 బంతుల్లోనే 42 పరుగులు సాధించి తన తుఫాన్ ఇన్నింగ్స్‌ను ముగించాడు. అతను కేవలం 22 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించి, ఆస్ట్రేలియాపై అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన సౌతాఫ్రికా బ్యాట్స్‌మెన్‌గా తన రికార్డును తానే అధిగమించాడు. ఈ సిరీస్‌లో ఇంతకుముందు అతను 25 బంతుల్లోనే ఫస్ట్ హాఫ్ సెంచరీ సాధించాడు. ఈ మ్యాచ్‌లో బ్రేవస్ బ్యాటింగ్ స్ట్రోక్స్‌లో హైలైట్ 10వ ఓవర్. ఆస్ట్రేలియా బౌలర్ ఆరోన్ హార్డీ వేసిన ఆ ఓవర్లో బ్రేవస్ ఒంటరిగా 26 పరుగులు సాధించాడు. ఆ ఓవర్లో ఒక వైడ్ బాల్ కూడా రావడంతో మొత్తం 27 పరుగులు వచ్చాయి. హార్డీ ఓవర్లో మొదటి రెండు బంతుల్లో కేవలం 2 పరుగులు మాత్రమే వచ్చాయి. ఆ తర్వాత బ్రేవస్ వరుసగా నాలుగు సిక్సులు బాది ప్రేక్షకులను ఉర్రూతలూగించాడు. ఈ ఇన్నింగ్స్‌లో బ్రేవస్ 26 బంతుల్లో 203 స్ట్రైక్ రేట్‌తో 53 పరుగులు చేశాడు. ఇందులో ఒక ఫోర్, ఆరు సిక్సులు ఉన్నాయి. ఒకే సిరీస్‌లో ఒక సెంచరీ, ఒక హాఫ్ సెంచరీతో, బ్రేవస్ భవిష్యత్తులో దక్షిణాఫ్రికా క్రికెట్‌కు ఒక గొప్ప ఆశాకిరణంగా మారనున్నాడు. అతని షాట్ సెలక్షన్స్, స్టైల్ చూస్తుంటే క్రికెట్ అభిమానులకు ఏబీ డివిలియర్స్‌ను గుర్తు చేస్తున్నాడు.



# పూజా హెగ్డేను వెంటాడుతున్న బ్యాడ్‌లక్

ఒకప్పుడు తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా వెలిగిన పూజా హెగ్డే, ప్రస్తుతం సరైన హిట్ కోసం కష్టాలు పడుతున్నారు. 'అల వైకుంఠపురములో' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఆమె నటించిన చాలా సినిమాలు ఆశించిన స్థాయిలో విజయం సాధించలేకపోయాయి. దీంతో ఆమెకు బ్యాడ్ లక్ వెంటాడుతోందని సినీ వర్గాలు చెబుతున్నాయి.అల వైకుంఠపురములో' తర్వాత పూజా నటించిన సినిమాలు వరుసగా నిరాశ పరిచాయి. అఖిల్‌తో చేసిన 'మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్', ప్రభాస్‌తో చేసిన 'రాధే శ్యామ్', విజయ్‌తో చేసిన 'బీస్ట్', రామ్ చరణ్‌తో చేసిన 'ఆచార్య' సినిమాలు బాక్సాఫీస్ వద్ద చతికిలపడ్డాయి. తెలుగులోనే కాకుండా బాలీవుడ్‌లో కూడా ఆమెకు కలిసి రాలేదు. 'సర్కస్' , దేవా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' చిత్రాలు కూడా విమర్శకుల నుంచి, ప్రేక్షకుల నుంచి ప్రతికూల స్పందన పొందాయి. అంతేకాకుండా, తమిళ నటుడు సూర్యతో చేసిన 'రెట్రో' కూడా నిరాశనే మిగిల్చింది. తాజాగా, ఆమె స్పెషల్ సాంగ్ చేసిన 'కూలీ' చిత్రం కూడా ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. ఈ సినిమాలో 'మోనికా' పాటలో ఆమె డ్యాన్స్ అందరినీ మెప్పించినప్పటికీ, సినిమాలో ఆ పాట ప్లేస్‌మెంట్ సరిగా లేకపోవడంతో ప్రేక్షకులు నిరాశపడ్డారు. దీనిపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ కూడా జరిగింది. ఈ వరుస పరాజయాలు పూజా హెగ్డే కెరీర్‌పై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. తిరిగి ఫామ్‌లోకి రావడానికి ఆమెకు ఒక పెద్ద హిట్ ఎంత అవసరమో ఈ పరాజయాలు స్పష్టం చేస్తున్నాయి. ఆమె చేతిలో విజయ్ జన నాయగన్ సినిమా ఒక్కటే ఉంది. మరి భవిష్యత్తులో ఆమె లక్ ఎలా ఉంటుందో చూడాలి.

---------------

## త్వరలో ఆఫ్రికాకు రాజమౌళి

## అక్కడే కీలక సన్నివేశాల చిత్రీకరన

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాపై ఆసక్తికరమైన అప్‌డేట్స్ వచ్చాయి. మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి స్వయంగా ఈ సినిమా గురించి కొన్ని విషయాలు వెల్లడించారు. కేవలం కొన్ని ప్రెస్ మీట్‌లు లేదా అప్‌డేట్స్ ద్వారా సినిమా కథాంశాన్ని పూర్తిగా వివరించలేమని రాజమౌళి స్పష్టం చేశారు. సినిమా గురించి అప్పటికప్పుడు ఏది అప్‌డేట్ ఇవ్వాలో అదే ఇస్తామని తెలిపారు. దక్షిణాఫ్రికాలో ఇటీవల జరిగిన అల్లర్ల కారణంగా అక్కడ ప్లాన్ చేసిన షూటింగ్ వాయిదా పడింది. సెప్టెంబర్ రెండో వారంలో సౌత్ ఆఫ్రికాలో షూటింగ్ ప్రారంభమయ్యే అవకాశాలు ఉన్నాయి. సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ ఆలస్యం కావడంతో, ఈ మధ్య హైదరాబాద్‌లోనే హీరోయిన్‌తో కొన్ని కీలక సన్నివేశాలను షూట్ చేశారు. ప్రస్తుతం షూటింగ్స్ నిలిచిపోయిన నేపథ్యంలో సౌత్ ఆఫ్రికా షెడ్యూల్ కోసం బిజీగా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో మునిగి పోయారు రాజమౌళి. ఈ క్రమంలో బాడీ ట్రాన్స్ఫర్మేషన్ మీద మహేష్ ఫోకస్ పెట్టాడు. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిపోతుందని, రాజమౌళి స్థాయికి తగ్గట్టుగా భారీ బడ్జెట్‌తో, గ్రాండ్ విజువల్స్‌తో తెరకెక్కుతుందని అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమాలో మహేష్ బాబుతో పాటు– పృథ్వీ రాజ్ సుకుమారన్ తో పాటు– ప్రియాంక చోప్రా కీలక పాత్రలలో నటిస్తున్నారు.








## చిరంజీవి బర్త్‌డేకు విశ్వంభర టీజర్ విడుదల?

### ఆసక్తిగా ఎదురు చూస్తున్న అభిమానులు

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నారు. అందులో విశ్వంభర భారీ బడ్జెట్ తో వస్తోంది. వశిష్ట డైరెక్షన్ లో వస్తున్న ఈ సినిమాను సోషియో ఫాంటసీ థ్రిల్లర్ గా తీసుకొస్తున్నారు. జెట్ స్పీడ్ తో షూటింగ్ జరుగుతోంది. త్వరలోనే రిలీజ్ కాబోతున్న ఈ సినిమా నుంచి భారీ అప్డేట్ రాబోతోంది. మూవీ టీజర్ ను ఇప్పటికే కట్ చేసినట్టు– తెలుస్తోంది. ఆగస్టు 22న చిరంజీవి పుట్టినరోజు సందర్భంగా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్టు– తెలుస్తోంది. త్వరలోనే రిలీజ్ డేట్ ను ప్రకటించబోతున్నారు. ఇప్పటికే ఆర్ ఆర్ కూడా కంప్లీట్ అయిపోయిందంట. గతంలో వచ్చిన ఫస్ట్ గ్లింప్స్ పై కొన్ని విమర్శలు వచ్చాయి. వీఎఫ్ ఎక్స్ వీక్ గా ఉందనే ప్రచారం జరిగింది. అందుకే ఈసారి ఎలాంటి విమర్శలకు తావు లేకుండా చూస్తున్నారంట. వశిష్ట అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే మెగా ఫ్యాన్స్ మెచ్చే విధంగా టీజర్‌ను కట్ చేయించినట్టు తెలుస్తోంది. చిరంజీవి కెరీర్ లోనే భారీ బడ్జెట్ తో వస్తున్న ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ నిర్మిస్తోంది. త్రిష, అషికా రంగనాథ్ హీరోయిన్లుగా చేస్తున్నారు. కీరవాణి మ్యూజిక్ అందిస్తున్నారు. ఈ సినిమాలో చిరంజీవి పాత కాలం నాటికి వెళ్లే సీన్స్ కూడా ఉంటయాంటున్నారు.

## త్వరలోనే నాగ్ కొత్త సినిమా ప్రకటన

చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరికొత్త రికార్డులు సృష్టిస్తుంటే.. కింగ్ నాగార్జున మాత్రం గట్టి కంబ్యాక్ కోసం కష్టపడుతున్నారు. 2022లో వచ్చిన బంగార్రాజు తర్వాత నాగ్ పెద్దగా హిట్ చూడలేదు. బ్రహ్మాస్త్ర హిట్ అయినప్పటికీ అది రణబీర్, అమితాబ్ బచ్చన్ ఖాతాలోకి చేరిపోయింది. ఆ తర్వాత వచ్చిన ది గోస్ట్ బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టగా.. నా సామి రంగా పర్లేదనిపరచింది. కింగ్ హీరోగా కాస్త బ్రేక్ ఇచ్చి.. సపోర్టింగ్ అండ్ స్పెషల్ రోల్స్‌కు షిఫ్టయ్యారు. నాగార్జున ఇటీ–వలే ధనుష్ 'కుబేర'తో ప్రేక్షకుల్ని అలరించారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు. ఈ సినిమాలో నాగ్ విలన్‌గా నటించారు. అయితే కింగ్ కొత్త సినిమా విషయంలో మాత్రం క్లారిటీ–రావడం లేదు. కానీ ఇప్పటికే నాగ్ కొత్త సినిమాపై గట్టిగా కసరత్తులు చేస్తున్నారు. ఈసారి ఆయన తమిళ దర్శకుడితో మైల్‌స్టోన్ మూవీ చేయబోతున్నట్టు–గా తెలుస్తోంది. 'రా.కార్తీక్' దర్శకత్వంలో నాగార్జున సినిమా చేయబోతున్నారు. ఈ ప్రాజెక్ట్‌ను 'కింగ్ 100' వర్కింగ్ –టైటిల్‌తో మొదలు పెట్టబోతున్నారు. తాజా అప్డేట్ ప్రకారం.. ఈ చిత్రాన్ని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఈ నెల 29న ప్రకటించనున్నట్లు సమాచారం. దీనికోసం ఇప్పటికే ఓ లుక్‌ను కూడా సిద్ధం చేసినట్లు– తెలుస్తోంది. అన్నపూర్ణ స్టూడియోను ప్రారంభించి 50 ఏళ్లు అవుతున్న సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను నాగ్ తమ సంస్థలోనే స్వయంగా నిర్మించనున్నారట. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటు–న్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలుకానుందని సమాచారం.